**రాజకీయ రౌడీలు తయారయ్యారు**

యువతకు ఉద్యోగాలు ఇస్తామన్న హామీని నిలబెట్టుకున్నామని, న్యాయపరమైన అడ్డంకులను అధిగమించి నియామకాలు పూర్తి చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అదే సమయంలో, రాజకీయ ముసుగులో నేరాలు చేసే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులకు ఆయన గట్టిగా సూచించారు. మంగళగిరిలోని ఏపీఎస్పీ పరేడ్ మైదానంలో కొత్తగా ఎంపికైన 5,757 మంది కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందజేసిన అనంతరం ఆయన ప్రసంగించారు.

# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక




సూర్యాపేట | బుధవారం | 17-12-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:328 | పేజీలు: 4 | వెల: రూ.1/-

INDIAN PREMIER LEAGUE

## ఐపీఎల్ 2026 షెడ్యూల్ ఖరారు

- అబుదాబిలో జరగనున్న ఆటగాళ్ల మినీ వేలం
- ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్‌కు రికార్డు ధర పలికే అవకాశం
- డిఫెండింగ్ చాంపియన్ ఆర్సీబీ హెూం గ్రౌండ్‌పై వీడని అనిశ్చితి

న్యూఢిల్లీ,డిసెంబర్16,(నిజం చెప్తుతాం)
ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 19వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. 2026 సీజన్‌ను మార్చి 26 నుంచి మే 31 వరకు నిర్వహించనున్నట్లు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఫ్రాంచైజీలకు తెలియజేసింది. అబుదాబిలో నేడు (మంగళవారం) జరగనున్న ఆటగాళ్ల మినీ వేలానికి ముందు జరిగిన సమావేశంలో ఐపీఎల్ సీడీవో హేమంగ్ అమిన్ ఈ వివరాలు వెల్లడించినట్టు 'క్రిక్‌బజ్' తన కథనంలో పేర్కొంది.



## మెక్సికోలో ఘోర విమాన ప్రమాదం

- ఏడుగురి మృతి
- కుప్పకూలిన ప్రైవేట్ విమానం
- ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేస్తుండగా ఘటన
- ప్రమాద స్థలం నుంచి 130 మంది తరలింపు

డిసెంబర్16,(నిజం చెప్తుతాం)
మెక్సికోలో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. అత్యవసర ల్యాండింగ్ చేసేందుకు ప్రయత్నిస్తూ ఓ ప్రైవేట్ విమానం కుప్పకూలిన ఘటనలో ఏడుగురు దుర్మరణం పాలయ్యారు. ఈ విషయాన్ని మెక్సికో స్టేట్ సివిల్ ప్రొటెక్షన్ కోఆర్డినేటర్ అడ్రిన్ హెర్నాండెజ్ అధికారికంగా ధ్రువీకరించారు.



## సంక్రాంతి సీజన్

- సంక్రాంతి పండుగకు నెల ముందే ఫుల్ అయిన రైళ్లు
- భారీగా వెయిటింగ్ లిస్ట్.. కొన్ని రైళ్లలో 'రిగ్రెట్' బోర్డులు
- విశాఖ, ఉత్తరాంధ్ర వెళ్లేవారికి తీవ్ర నిరాశ
- ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కుంటున్న ప్రయాణికులు

హైదరాబాద్,డిసెంబర్16,(నిజం చెప్తుతాం)
సంక్రాంతి పండుగకు స్వస్థలాలకు వెళ్లాలనుకునేవారికి రైల్వే శాఖ నుంచి నిరాశ తప్పలేదు. పండుగకు నెల రోజుల సమయం ఉండగానే ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లే రైళ్లలో బెర్తులన్నీ నిండిపోయాయి. ప్రస్తుతం ఏ రైలులో రిజర్వేషన్ కోసం ప్రయత్నించినా భారీ వెయిటింగ్ లిస్ట్ కనిపిస్తోంది.

## యూరియా పక్కదారి పట్టకుండా
# సర్కార్ కొత్త ప్లాన్

**యూరియా బ్లాక్ మార్కెట్‌కు చెక్..** | కొనుగోళ్ల కోసం ప్రత్యేక యాప్: మంత్రి తుమ్మల

- ఇకపై యాప్‌లోనే యూరియా
- పంటల సర్వేకు జర్మనీ కంపెనీతో తుది దశలో చర్చలు
- యూరియా అక్రమంగా బ్లాక్ మార్కెట్‌కు, పరిశ్రమలకు తరలిపోకుండా నేరుగా రైతులకే అందేలా చర్యలు
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



హైదరాబాద్,డిసెంబర్16,(నిజం చెప్తుతాం)
రాష్ట్రంలో యూరియా కొనుగోళ్ల కోసం త్వరలోనే ఒక ప్రత్యేక మొబైల్ యాప్‌ను తీసుకురానున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. యూరియా అక్రమంగా బ్లాక్ మార్కెట్‌కు, పరిశ్రమలకు తరలిపోకుండా నేరుగా రైతులకే అందేలా ఈ చర్యలు చేపడుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. మీడియాతో ఈరోజు నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన ఈ కీలక విషయాలను పంచుకున్నారు.పత్తి అమ్మకాల కోసం ప్రవేశపెట్టిన 'కపాస్ కిసాన్' యాప్ వంద శాతం విజయవంతమైందని, అదే స్ఫూర్తితో యూరియా యాప్‌ను రూపొందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ యాప్‌పై రైతు వేదికల ద్వారా రైతుల అభిప్రాయాలు సేకరించామని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాలేదని అన్నారు. స్లాట్ బుకింగ్ వంటి విషయాల్లో రైతులకు సహాయం అందించేందుకు రైతు వేదికల వద్ద ఏఈవోలు అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. కొందరు కేవలం రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసమే విమర్శలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.అదే సమయంలో, పంటల సర్వే కోసం శాటిలైట్ టెక్నాలజీని వినియోగించేందుకు జర్మనీకి చెందిన ఒక సంస్థతో చర్చలు తుది దశలో ఉన్నాయని తుమ్మల తెలిపారు.



## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
# ఢిల్లీ పర్యటన

- కేంద్రమంత్రులతో వరుస భేటీ
- కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్‌లను కలిసిన సీఎం
- విజన్ డాక్యుమెంట్‌ను అందజేసిన ముఖ్యమంత్రి
- యంగ్ ఇండియా స్కూళ్లకు పెట్టే ఖర్చును ఎఫ్‌ఆర్‌బీఎం పరిధి నుంచి తొలగించాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ,డిసెంబర్16,(నిజం చెప్తుతాం)
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశ రాజధాని ఢిల్లీలో పలువురు కేంద్రమంత్రులను కలిశారు. రెండు రోజుల క్రితం మెస్సీతో మ్యాచ్ అనంతరం ఆయన హైదరాబాద్ నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. రెండు రోజులుగా ఆయన ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. మంగళవారం ఆయన కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్‌లతో భేటీ అయ్యారు.తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను నిర్మలా సీతారామన్‌కు అందజేశారు.

## ఢిల్లీ వాయు
# కాలుష్యం ఎఫెక్ట్

- ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఎలక్ట్రిక్ బైక్‌పై వచ్చిన గడ్డం వంశీ
- ఢిల్లీలో వాయు నాణ్యత సూచీ దారుణంగా పడిపోయిందని ఆందోళన
- అందరూ ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాలని సూచన



న్యూఢిల్లీ,డిసెంబర్16,(నిజం చెప్తుతాం)
దేశ రాజధాని ఢిల్లీలో వాయు నాణ్యత ప్రమాదకర స్థాయికి చేరుకుంటోంది. ఈ నేపథ్యంలో, తెలంగాణ రాష్ట్రానికి చెందిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఎలక్ట్రిక్ బైక్‌పై పార్లమెంటుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఢిల్లీలో వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ) గణనీయంగా పడిపోయిందని వెల్లడించారు.వాయు నాణ్యత ఇదే విధంగా క్షీణిస్తే భవిష్యత్ తరాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

## మరో రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం
# పడిపోవడం ఖాయం

**కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు అధికార గర్వం పెరిగిపోయిందన్న కేటీఆర్**

- ప్రభుత్వ నిధులు, ఇందిరమ్మ ఇళ్లు నేతల సొంత ఆస్తి కాదని స్పష్టీకరణ
- యూరియా కొరతను కప్పిపుచ్చుకునేందుకే కొత్త యాప్ డ్రామా
- బీసీ రిజర్వేషన్లు తగ్గించి రేవంత్ రెడ్డి మోసం చేశారని విమర్శలు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,డిసెంబర్16,(నిజం చెప్తుతాం)
రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు అధికార మదంతో, పెత్తందారీ ధోరణితో వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ నేతల సొంత ఆస్తి కాదని, అవి ప్రజల సొమ్ము అని ఆయన స్పష్టం చేశారు.ఇవాళ తెలంగాణ భవన్‌లో ఖానాపూర్, షాద్‌నగర్ నియోజకవర్గాలకు చెందిన నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల అభినందన సభలో కేటీఆర్ మాట్లాడారు.



## మా ఆదివాసీ దేవుళ్ల జోలికొస్తే
# ఊరుకునేది లేదు

- రెండు విడతల పంచాయతీ ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయన్న మంత్రి
- ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటిందన్న సీతక్క
- పూర్తిస్థాయి నిధులు గ్రామాలకు అందాలనే ఉద్దేశంతో ఎన్నికలు నిర్వహించినట్లు వెల్లడి

హైదరాబాద్,డిసెంబర్16,(నిజం చెప్తుతాం)
మా ఆదివాసీ దేవుళ్ల జోలికి వచ్చినా, మా అస్థిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినా ఊరుకునేది లేదని తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క హెచ్చరించారు. ఈరోజు ఆమె మీడియాతో మాట్లాడుతూ, సమ్మక్క-సారలమ్మ జాతర, ఆదివాసీ సంస్కృతి, ఆత్మగౌరవంపై తప్పుడు వ్యాఖ్యలు చేసి, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. ఇలాంటి వాటిని తాము సహించేది లేదని స్పష్టం చేశారు. ఇళ్ల విషయంలో బీఆర్ఎస్ నాయకులు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.



## విజయవాడలో కూల్చివేతలపై సీబీఐ
# విచారణ జరిపించాలి

- రూ.150 కోట్ల భూమి కోసమే పేదల ఇళ్లను కూల్చారని ఆరోపణ
- సీఎం చంద్రబాబు, లోకేష్, స్థానిక ఎంపీ, కార్పొరేటర్‌పై తీవ్ర విమర్శలు
- న్యాయస్థానం ఆదేశాలను సైతం పక్కనపెట్టి కూల్చివేశారని ఆగ్రహం



హైదరాబాద్,డిసెంబర్16,(నిజం చెప్తుతాం)
విజయవాడ నగరంలోని జోజి నగర్ ప్రాంతంలో ఇళ్ల కూల్చివేశారంటూ వైసీపీ అధినేత జగన్ తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనపై తక్షణమే సీబీఐ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. కూల్చివేతలకు గురైన బాధితులను పరామర్శించి, వారికి సంఘీభావం తెలిపారు. సుప్రీంకోర్టులో కేసు విచారణలో ఉండగా, డిసెంబర్ 31 వరకు బాధితులకు ఊరట లభించినప్పటికీ, భారీ పోలీసు బందోబస్తు మధ్య ఇళ్లను కూల్చివేయడం దారుణమని అన్నారు. ఈ సందర్భంగా జగన్ మీడియాతో మాట్లాడుతూ... రూ. 150 కోట్ల విలువైన 2.17 ఎకరాల భూమిని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకే ఈ కుట్ర జరిగిందని ఆరోపించారు. చంద్రబాబు గత ప్రభుత్వ హయాంలోనే నకిలీ పత్రాలు సృష్టించి, 2016లో బ్యాక్ డేట్‌తో ఒక బోగస్ సొసైటీని రిజిస్టర్ చేసి, ఉద్దేశపూర్వకంగా న్యాయపరమైన వివాదాన్ని సృష్టించారని విమర్శించారు.

# నిరుపేదలకు రగ్గులు పంపిణీ చేసిన బిజెపి నేత గుండె గణేష్ ముదిరాజ్..



శేరిలింగంపల్లి, డిసెంబర్ 16 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – నిరుపేదలు, అభాగ్యులు చలి నుండి తట్టుకుని ఉపశమనం పొందడానికి తనవంతు సాయం చేయాలనే ఉద్యేశం తో మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ ప్రతీ సంవత్సరం శీతాకాలం లో రగ్గులు పంపిణీ చేస్తారు. అందులో భాగంగానే ఈ సారి కూడా శేరిలింగంపల్లి నియోజకవర్గం బీజేపీ కాంటెస్టేడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ఆదేశాల మేరకు గణేష్ ముదిరాజ్ మియాపూర్ డివిజన్ పరిధిలోని బి కే ఎన్ క్లేవ్, మియాపూర్ మెట్రో స్టేషన్, రోడ్లపై నిరాశ్రయులైన నిరుపేదలకు, వృద్ధులకు, మహిళలకు, చిన్నపిల్లలకు రగ్గులు పంపిణీ చేశారు. ప్రతీ సంవత్సరం తనవంతు సాయంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టి వారికి సాయం చేయాలని నిర్ణయం తీసుకుని ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలు చేస్తుంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, రెడ్డమ్మ, రామకృష్ణ రెడ్డి, శ్రీను, రాము, గోపాల్ రెడ్డి, శేఖర్, రాములు, నరేష్, హరి తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు ఆర్టీసీ డిపోలో ఎండీ వై. నాగిరెడ్డి ఆకస్మిక తనిఖీ

**- సేవల మెరుగుదలకు కీలక సూచనలు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు డిసెంబర్ 16 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మేడారం పర్యటనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి మణుగూరు ఆర్టీసీ డిపోను సందర్శించారు. ఈ సందర్భంగా డిపో పరిసరాల పరిశుభ్రత, బస్సుల నిర్వహణ, ప్రయాణికులకు అందిస్తున్న సౌకర్యాలు, సిబ్బంది పనితీరు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. డిపోలోని బస్సుల స్థితిగతులు, మెయింటెనెన్స్ విధానాలు, షెడ్యూళ్ల అమలు తీరును ఎండీ అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మేడారం జాతర సమయంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని బస్సుల సంఖ్య, సిబ్బంది సమన్వయం, భద్రతా ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సేవలు అందించాలని, సమయపాలనకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. సిబ్బంది విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని, ప్రభుత్వ ఆస్తులను కాపాడుకోవడంతో పాటు ఆర్టీసీ ప్రతిష్టను మరింత పెంచేలా సేవలు అందించాలని సూచించారు. డిపోలో పరిశుభ్రత, క్రమశిక్షణ మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.మేడారం పర్యటనలో భాగంగానే మణుగూరు ఆర్టీసీ డిపోను సందర్శించానని, క్షేత్రస్థాయి పరిస్థితులు తెలుసుకోవడం ద్వారా సేవల నాణ్యతను మరింత పెంచే చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మణుగూరులో సమ్మక్క-సారక్క టాటా మ్యాజిక్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు డిసెంబర్ 16 (నిజం చెపుతాం): మణుగూరు పట్టణంలో సమ్మక్క%–%సారక్క టాటా మ్యాజిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టాటా మ్యాజిక్ డ్రైవర్లు, ఓనర్ల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ అభివృద్ధి, డ్రైవర్లు%–%ఓనర్ల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ నిబంధనల అమలు, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణ లక్ష్యంగా నూతన కమిటీ బాధ్యతలు స్వీకరించనుందని నాయకులు తెలిపారు. సభ్యులందరి సమ్మతితో అధ్యక్షుడిగా మల్లేష్, ఉపాధ్యక్షుడిగా పగిడిపల్లి శ్యామ్ కుమార్, కార్యదర్శిగా ఎస్. సతీష్ కుమార్, ఖజానాదారుగా బుర్ర చక్రి, జాయింట్ కార్యదర్శిగా అలవల శ్రీనులను నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ, టాటా మ్యాజిక్ డ్రైవర్లు, ఓనర్ల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తామని, రవాణా రంగంలో ఎదురయ్యే సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే సభ్యుల ఐక్యతతో యూనియన్‌ను మరింత బలోపేతం చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పలువురు డ్రైవర్లు, ఓనర్లు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.

# కెసిఆర్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద పారిశుద్ధ్య పనులు చేపట్టాలి..

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి వార్డ్ నెంబర్ బండారు శరత్ బాబు**

**- సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక సమస్యల సర్వే అధికారులకు వినతి పత్రం**



భద్రాచలం డిసెంబర్ 16(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పట్టణంలోని కెసిఆర్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వెంటనే ఆయా పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టి రోగాల బారి నుండి ప్రజలను కాపాడాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంపీ నర్సారెడ్డి నాలుగో వార్డ్ నెంబర్ బండారు శరత్ బాబులు డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం 13వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించి గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుకి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి బండారు శరత్ బాబు మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద నిర్మించిన సైడ్ డ్రైనేజీపై కల్వర్టు నిర్మించకపోవడం వల్ల చిన్న పిల్లలు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా కాలువ పొంగి దోమలు పందులు సైరవిహారం చేస్తున్నాయని ఆ ప్రభావంతో కేసీఆర్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద అనేక మంది ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అన్నారు. కాలనీ మధ్యలో చెట్లు విపరీతంగా పెరిగి అడవిని తలపించే పరిస్థితి నెలకొందని వెంటనే గ్రామపంచాయతీ అధికారులు కేసీఆర్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమీపంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరారు. వీధిలైట్లు కూడా వెలగటం లేదని సాయంత్రమైతే చిమ్మ చీకటి కమ్ముకొని ఇండ్ల నుండి బయటకు రావాలంటేనే భయం భయంగా గడపాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. పట్టణంలో అనేకచోట్ల సోలార్ లైట్లు వేశారని పేదలండి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద కూడా సోలార్ లైట్లు వేసి శాశ్వత పరిష్కారం చూపించాలని కోరారు.సిపిఎం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించిన స్థానిక సమస్యల సర్వేలో అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయని వెంటనే ఈ సమస్యలపై అధికారులు స్పందించకపోతే పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు కుంజా శ్రీనివాస్ సున్నం ప్రవీణ్ గంగరాజు ఎస్ఎఫ్ఐ నాయకులు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన.. కేంద్రమంత్రులతో వరుస భేటీ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశ రాజధాని ఢిల్లీలో పలువురు కేంద్రమంత్రులను కలిశారు. రెండు రోజుల క్రితం మెస్సీతో మ్యాచ్ అనంతరం ఆయన హైదరాబాద్ నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. రెండు రోజులుగా ఆయన ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. మంగళవారం ఆయన కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్‌లతో భేటీ అయ్యారు.తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను నిర్మలా సీతారామన్‌కు అందజేశారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లకు పెట్టే ఖర్చును ఎఫ్ఆర్‌బీఎం పరిధి నుంచి తొలగించాలని రేవంత్ రెడ్డి కోరారు. అనంతరం కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో సమావేశమయ్యారు.

# టిఆర్ఎస్ (డి) పార్టీరవీంద్రభారతిలో గాయకుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం కాంస్య




**- విగ్రహాన్నిఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది**

**- టిఆర్ఎస్(డి) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ**

భద్రాచలం డిసెంబర్ 16(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:హైదరాబాద్ రవీంద్రభారతిలో ఆంధ్రప్రదేశ్ లో జన్మించి చెన్నైలో స్థిరపడ్డ గాయకుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం చాలా దుర్మార్గమైన చర్య గా టిఆర్ఎస్ (డి) పార్టీ ఖండిస్తున్నది.ప్రముఖ గాయకుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం తెలుగు చలనచిత్ర రంగానికి అందించిన సేవలను మరువలేము అదే సందర్భంలో ఆయన జన్మించిన ఆంధ్రప్రదేశ్లో కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఉంటే స్వాగతించే వాళ్ళంమన తెలంగాణలో అందెశ్రీ, గద్దర్ అన్న, కొండా లక్ష్మణ్ బాపూజీ, అమరుడైన శ్రీకాంతాచారి, పోలీస్ కృష్ణయ్య కాంస్య విగ్రహాలను ఏర్పాటు చేస్తే స్వాగతించే వాళ్ళం. అభినందించే వాళ్ళం. ఆప్యాయంగా గుండెల్లో పెట్టుకునే వాళ్ళం.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒకటే డిమాండ్ చేస్తున్నాం. అదే ఆంధ్రప్రదేశ్లో మన తెలంగాణ కు చెందిన అందెశ్రీ, గద్దర్ అన్న, కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్యవిగ్రహాలను ఏర్పాటు చేస్తారా? అని టిఆర్ఎస్ (డి) పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాము,ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆంధ్ర పెత్తందారీ వ్యవస్థ కొనసాగుతుంది.కాంట్రాక్టులు కూడా ఆంధ్ర వారికి అప్పజెప్పడం జరిగింది. మంత్రి పదవులు కూడా సమైక్యవాదులకే అప్పజెప్పడం జరిగింది. తెలంగాణ వస్తే రామోజీ ఫిలిం సిటీని 1000( వేయి) నాగళ్ళతో దున్నుతామన్నా కెసిఆర్ మాట ఏమైంది? తెలంగాణ వస్తే ఆంధ్ర విద్యా సంస్థలు ఉండవు కేవలం తెలంగాణ విద్యాసంస్థలు ఉ ంటాయి అని చెప్పిన కేసీఆర్ మాట ఏమైనది అని ప్రశ్నిస్తున్నాం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ సమైక్యవాదుల చేతిలో కీలుబొమ్మగా మారి వారికే ఉన్నత పదవులు ఇవ్వడం జరిగింది. ఆంధ్ర గుత్తాధిపత్యాన్ని చాటి చెప్పడం జరిగింది. అదేవిధంగా తరువాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తెలంగాణ ఉద్యమకారులను గుర్తించకుండా, వారికి అన్యాయం చేస్తూ సమైక్యవాదుల చేతిలో, గుత్తాధిపత్యానికి ప్రాతినిధ్యం వహిస్తున్న చేతిలో కీలుబొమ్మగా మారిపోయినది.మన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో మన నీళ్లు మనకు లేవు. మన నిధులు మనకు లేవు. మన నియామకాలు మనకు లేవు. పైగా మనము సృష్టించిన తెలంగాణ తల్లిని మార్పు చేస్తాం. టీఎస్.ను టీజీగా మారుస్తాము సమైక్య ఆంధ్రప్రదేశ్ లోనే మన పరిపాలన సాగుతున్నట్లుగా అనిపిస్తుంది. ఇది చాలా బాధాకరమైన విషయం. అందుకే టిఆర్ఎస్ ( డి )పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి ప్రముఖ గాయకుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం కాంస్య విగ్రహాన్ని రవీంద్ర భారతి నుండి తీసివేసి వేరేచోట ఏర్పాటు చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నాము.ఆంధ్రప్రదేశ్లో మన తెలంగాణకు చెందిన అందెశ్రీ, ప్రజా గాయకుడు గద్దర్ అన్న, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలను ఏర్పాటు చేస్తారా? ఆలోచించండి. మన తెలంగాణ వస్తే మన ప్రముఖుల విగ్రహాలను మనం ఏర్పాటు చేయాలి తప్ప వేరొక రాష్ట్రానికి చెందిన వారి విగ్రహాలను ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం అని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

# రాష్ట్రస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుల సత్తా



భద్రాచలం డిసెంబర్ 16(నిజం చెపుతాం న్యూస్) భద్రాది కొత్తగూడెం జిల్లా:భద్రాద్రి కొత్తగూడెం జిల్లాజిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి.ఖమ్మంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన క్రీడాకారులకు 8 పతకాలు సాధించినట్లు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జివి రామిరెడ్డి తెలిపారు. మాస్టర్ 1 కేటగిరిలో 66 విభాగంలో డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ కు రజిత పతకం,కోమండ్ల వేణు కు కాంస్య పతకం,మాస్టర్ 2 కేటగిరీలో 66 కేజీల విభాగంలో పొట్లపల్లి రామకృష్ణ కు కాంస్య పతకం, మాస్టర్ 4 కేటగిరీలో 74 విభాగంలో డివి శంకర్రావుకు బంగారు పతకం ,మాస్టర్ 2 కేటగిరిలో 74 కేజీలు విభాగంలో రజిత పథకం మాస్టర్ 1 విభాగంలో భోగాల వీరారెడ్డి కు కాంస్య పతకం, మరియు మహిళల కేటగిరిలో జూనియర్స్ విభాగంలో, 76 కేజీల విభాగంలో, మామిడి భూమిక కు బంగారు పతకము, 69 విభాగములో దొడ్డపనేని మేఘనా చౌదరి కు రజిత పతకం సాధించినట్లు తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులు మాట్లాడుతూ భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవి రామిరెడ్డి కఠోర శిక్షణ వలన ఈ విజయం సాధ్యమైనట్లు తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులను తెలంగాణ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వి మల్లేష్, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి పట్టణ ప్రముఖులు, పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, పలువురు రాజకీయ నాయకులు, గ్రీన్ భద్రాద్రి సభ్యులు, సిటీ స్టైల్ జిమ్ సభ్యులు తదితరులు అభినందించడం జరిగింది.

# భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయంలో అగ్నిప్రమాదాలపై అవగాహన కార్యక్రమం





భద్రాచలం డిసెంబర్ 16 (నిజంచెపుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో అగ్నిప్రమాదాల నివారణపై అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బందికి అగ్నిప్రమాదాలు సంభవించిన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తక్షణ చర్యలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.అగ్నిమాపక శాఖ అధికారులు అగ్నిప్రమాదాలకు దారితీసే కారణాలు, విద్యుత్ లోపాలు, దీపాలు, పూజా సామగ్రి వినియోగంలో పాటించాల్సిన భద్రతా ప్రమాణాలను వివరించారు. అలాగే అగ్నిమాపక పరికరాల వినియోగం, ఎమర్జెన్సీ సమయంలో భక్తులను సురక్షితంగా బయటకు తరలించే విధానాలపై ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, భక్తులు అధికంగా సందర్శించే ఆలయాల్లో అగ్నిప్రమాదాల నివారణ అత్యంత కీలకమని, సిబ్బంది అప్రమత్తతే ప్రమాదాలను నివారించే ప్రధాన ఆయుధమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది, దేవస్థానం అధికారులు, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# శాంతియుత ఎన్నికలే లక్ష్యం : అడిషనల్ డీసీపీ రామానుజం

**- శాంతియుత ఎన్నికలే లక్ష్యంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా బాధ్యతలు నిర్వహించాలని అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం అన్నారు.**



నిజం న్యూస్ డిసెంబర్16 (వైరా నియోజకవర్గ రిపోర్టర్ రాము )ఏన్కూరు మండలం పరిధిలో మూడో విడత పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సిబ్బంది యొక్క విధివిధానాలపై అవగాహన కార్యక్రమం ఏన్కూర్ పోలీస్ స్టేషన్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ....గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతం చేయడానికి పోలీస్ సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల విధులలో ఎవరైనా నిర్లక్ష్యం వహించినా, నిబంధనలను ఉల్లంఘించినా శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. విధినిర్వహణలో సిబ్బందికి ఏదైనా ఇబ్బందులు, ఆకస్మిక సమస్యలు ఎదురైతే, వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, వ్యక్తిగతంగా నిర్ణయాలు తీసుకోవద్దని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటిస్తూ..ఎన్నికల విధులలో ఎలాంటి అలసత్వం లేకుండా క్రమశిక్షణతో తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభంజనం





**- గ్రామ స్థాయిలో కార్యకర్తల పోరాటం అద్భుతమైనది**
**- కాంగ్రెస్ ప్రజా పాలనను రాష్ట్ర ప్రజలు పెద్ద ఎత్తున దీవిస్తున్నారు**
**- విజన్ డాక్యుమెంట్ తో రాష్ట్రానికి భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడులు**
**- 2047 నాటికి 1.39 లక్షల మెగావాట్ల విద్యుత్తు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం**
**- దేశంలో అతి ఎక్కువ తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డు**
**- మధిర నియోజకవర్గంలో సర్పంచుల అభినందన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

మధిర డిసెంబర్ 16 నిజం చెపుతాం రాష్ట్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇప్పటికే 85 శాతం స్థానాలు గెలుచుకుని కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టిస్తుందని, ఇందిరమ్మ ప్రజా పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ప్రజలు పెద్ద ఎత్తున దీవించి కాంగ్రెస్ నేతలను పెద్ద ఎత్తున గెలిపిస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఆయన మధిర నియోజకవర్గ కేంద్రంలో తాజాగా గెలిచిన సర్పంచుల అభినందన సభలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున స్థానాలు గెలుచుకొని విజయ దుందిభించి మోగించి చరిత్ర సృష్టించారని, పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా అత్యంత ప్రజాసామిక పద్ధతిలో జరుగుతున్నాయని డిప్యూటీ సీఎం తెలిపారు. ఫలితాలు హర్షించదగిన రీతిలో వెల్లడి అయ్యాయని డిప్యూటీ సీఎం అన్నారు. ఎవరు సర్పంచులుగా గెలిచిన ప్రభుత్వం తరపున న్యాయం చేస్తాం నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు సమానంగా అభివృద్ధి చేస్తాం అని డిప్యూటీ సీఎం అన్నారు. ఈ విజయ దుందుభి లో కాంగ్రెస్ కార్యకర్తల కృషి పోరాటం అద్భుతమైనదని అన్నారు. మొదటి విడతలో చేపట్టిన నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇల్లు, ప్రతి ఇంటికి ఐదు లక్షలు ఖర్చు చేస్తున్న తీరు, రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వారి పక్షాన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 8,600 కోట్లు ఆర్టీసీకి చెల్లించిందని డిప్యూటీ సీఎం వివరించారు. రాష్ట్రంలో 1.15 లక్షల కుటుంబాలు ఉండగా అందులో 93 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని ఇందుకు గాను ప్రభుత్వం 13,500 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 85% మంది 20 యూనిట్ల కింద ఉచిత విద్యుత్ కింద ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలకు ఇంటింటికి వెళ్లి చీరలు పంపిణీ చేస్తున్నామని వివరించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తున్నాం అన్నారు. రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామని తెలిపారు. దేశంలోనే అతి ఎక్కువ తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డు సాధించిందని అభివృద్ధి చెందిన గుజరాత్ లాంటి రాష్ట్రాలు కూడా తెలంగాణ లతో పోటీపడే పరిస్థితి లేదని డిప్యూటీ సీఎం అన్నారు. ఎక్కడ నదులకు ఆనకట్టలు కట్టాలి, ఏ ప్రాంతంలో రోడ్లు వేయాలి ఏ ప్రాంతంలో బుల్లెట్ ట్రైన్లు నడపాలి పరిశ్రమలు, విద్యాసంస్థలు, ఫార్మా, ఐటీ పార్కులు ఎక్కడ నెలకొల్పాలు అనేది విజన్ డాక్యుమెంట్ 2047లో వివరించామని డిప్యూటీ సీఎం తెలిపారు. 2017 కల్లా త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీని సాధించబోతున్నాం అందులో భాగంగా 1.39 లక్షల మెగావాట్ల విద్యుత్ అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం, ఎలా అందించబోతున్నామో ఈజన్ డాక్యుమెంట్లో వివరించామని డిప్యూటీ సీఎం తెలిపారు. విజన్ డాక్యుమెంట్ విడుదల చేసిన గంటల వ్యవధిలోనే 5.75 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తరలివచ్చాయి, భవిష్యత్తులో రాష్ట్రంలోకి పెద్ద ఎత్తున పెట్టుబడులు తరలి రానున్నాయని డిప్యూటీ సీఎం తెలిపారు. మధిర నియోజకవర్గంలో 131 సర్పంచ్ స్థానాలకు గాను 90 స్థానాలకు పైగా కాంగ్రెస్ అభ్యర్థులు గెలుచుకొని రికార్డు సృష్టించారని 1983 నుంచి చూస్తే ఈ స్థాయిలో కాంగ్రెస్ అభ్యర్థులు ఎన్నడు కూడా ఇంత పెద్ద మొత్తంలో సర్పంచ్ స్థానాలు గెల్చుకోలేదని, తాజా ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు అద్భుత విజయాలు సాధించారని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రతి సర్పంచ్ కూడా రాగద్వేషాలకు అతీతంగా పనిచేయాలని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం పనిచేస్తే నాయకుడు కాలేడు అని డిప్యూటీ సీఎం వివరించారు. ఈరోజు నుంచే సర్పంచుల బాధ్యత మొదలైంది కేవలం వ్యవసాయమే కాదు వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు విద్యా, వైద్య రంగాలపై సర్పంచులు దృష్టి సారించాలని నిత్యం సమీక్షించాలని తెలిపారు. పిల్లలు ఎంత బాగా చదువుకొని పైకి వస్తే వారు ఊరు గురించి అంత బాగా ఆలోచిస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. సర్పంచులు పాఠశాలలను సందర్శించాలి అక్కడ బోధన ఎలా జరుగుతుంది వసతి సౌకర్యాలు ఎలా ఉన్నాయో సమీక్షించి ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దాలని తెలిపారు. విద్య, వైద్యం రంగాలపై సర్పంచులు ప్రత్యేకంగా దృష్టి సారించాలి ఈ రెండు అంశాలపై 24 గంటలు తాను అందుబాటులో ఉంటానని, ఎవరికి ఎలాంటి సమస్య వచ్చినా తనకు నేరుగా ఫోన్ చేయవచ్చు లేదా తన కార్యాలయ సిబ్బంది అందుబాటులో ఉంటారని డిప్యూటీ సీఎం తెలిపారు. అంతరాలు లేని సమ సమాజం సృష్టించడం, ప్రపంచంతో పోటీపడేలా రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవడమే ప్రజా ప్రభుత్వం ఎజెండా అని డిప్యూటీ సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీల కడుపు కొట్టేందుకే ఉపాధి హామీ స్థానంలో కొత్త బిల్లు ప్రవేశపెట్టడం

**- వ్యవసాయ కూలీల బాధ్యతను కేంద్ర ప్రభుత్వం తన భుజాల మీద నుండి తప్పించుకోవడమే లక్ష్యం**
**- పేర్ల నాగయ్య, సి.పి.ఐ. (ఎం-ఎల్ )మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి**




నాగారం డిసెంబర్ 16.నిజం చెపుతాం...గ్రామాలలో వ్యవసాయ కార్మికుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం తన భుజాలపై నుండి తప్పించుకోవడం కోసమే కొత్త బిల్లు పేరుతో కుట్రలు చేస్తుందని సి.పి.ఐ. (ఎం-ఎల్ )మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ పేర్ల నాగయ్య కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించినారు. మంగళవారం నాగారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సవరిస్తూ, దానికి కొత్తగా " వికసిత్ భారత్ - గ్యారంటీ ఫర్ రోజుగార్ అండ్ అజీవక మిషన్" గా మారుస్తూ పార్లమెంటులో బిల్లుని ప్రవేశపెట్టాలని చూడడం, దానికి పైపై మెరుగులు దిద్దుతూ ఇకనుండి 100 రోజులు కాదు 120 రోజులు పని దినాలు కల్పిస్తామని చెబుతున్నారు. ఇది పచ్చి మోసపు మాట. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనికి 100% నిధులు కేటాయించే స్థానంలో, 60 శాతం నిధులే కేటాయిస్తూ, 40 శాతం నిధులు రాష్ట్రాల మీద బలవంతంగా రుద్దడం అనేది ముసాయిదా ప్రధాన లక్ష్యం. గ్రామీణ ప్రాంతాల నుండి వసూలు అవుతున్న పన్ను లు మొత్తం కేంద్ర ప్రభుత్వం తీసుకొని, నిధుల కేటాయింపు మాత్రం రాష్ట్రాలకు వదిలేయడం దుర్మార్గమైన చర్య. దీనివలన 120 రోజుల పని కాదు కదా, కనీసం ఇప్పుడు దొరుకుతున్న 100 రోజుల పని కూడా లభించదు అని ఆయన దుయ్యబట్టినారు. తప్పును మొత్తం రాష్ట్ర ప్రభుత్వాల మీద నెట్టి, ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తుందని ఆయన అన్నారు.దేశవ్యాప్తంగా వ్యవసాయ కూలీలందరూ సంవత్సరానికి 210 దినాలు కల్పిస్తూ, కనీస వేతనం రోజుకు 700 రూపాయలు ఇవ్వాలని, ప్రజలు డిమాండ్ చేస్తుంటే, ప్రభుత్వం కుట్రలు పన్ని, సమస్యను పక్కదారి పట్టిస్తుందని ఆయన ఆరోపించారు. పథకం పేరు మార్చినంత మాత్రాన పేదల కడుపులు నిండవని, సంవత్సరానికి 210 దినాలు కల్పిస్తూ, రోజుకు కనీస వేతనం 700 రూపాయలు ఇచ్చేంతవరకు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు నిర్వహించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చినారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వేర్పుల లక్ష్మన్న, టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ గొడ్డలి నరసయ్య, టి యు సి ఐ జిల్లా కమిటీ సభ్యులు మామిడి సుధాకర్, కమటం బుచ్చాలు, తుంగ బిక్షం తదితరులు పాల్గొన్నారు

# గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తిగా శాంతియుతంగా జరపాలి

**- సిఐ .జి. చరమందరాజు రాజు**



హుజూర్ నగర్ డిసెంబర్ 16 నిజం చెపుతాం న్యూస్ శాంతియుతంగా జరగడం కోసం హుజూర్నగర్ సర్కిల్ పరిధిలో గల 5 పోలీస్ స్టేషన్ల గ్రామాలలో 144 సెక్షన్ మరియు 30 పోలీస్ యాక్ట్ లు గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే 118 పోలింగ్ కేంద్రాల వద్ద అమల్లో ఉన్నందున హుజూర్నగర్ సీఐ జి.చరమంద రాజు ప్రజలకు తగు సూచనలు చేసినారు 144 సెక్షన్ అమలు ఉన్నందున ప్రజా శాంతి భద్రతకు భంగం కలిగే అవకాశమున్న సందర్భాల్లో 144 సెక్షన్ ప్రకారం ఒక ప్రాంతంలో నలుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపుగా గుమికూడడం, ఆయుధాలతో తిరగడం, ఉద్రిక్తత రేకెత్తించే కార్యకలాపాలు నిర్వర్తించడం నిషేధం అదేవిధంగా మీ యొక్క గ్రామపంచాయతీల్లో గల పోలింగ్ కేంద్రాలలో గల 100 మీటర్ల మరియు 200 మీటర్ల గీత దాటి అనవసరం ఎవ్వరు రాకూడదుఈ ఆదేశాల ఉల్లంఘనపై భారత దండ నిబంధనల సెక్షన్ 188 కింద కేసులు నమోదు చేయబడుతూ, శిక్షకు గురికావాల్సి ఉంటుంది30 పోలీస్ యాక్ట్ నిబంధనలుపోలీస్ యాక్ట్ సెక్షన్ 30 ప్రకారం జిల్లా ఎస్పీ డీఎస్పీ ప్రజా సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించే సమయం, మార్గం, షరతులను నిర్ణయించే అధికారం కలిగి ఉంటారుపెద్ద ఎత్తున ర్యాలీలు, మిచింగ్‌లు, మైక్ సెట్లు మొదలైనవాటికి ముందస్తుగా పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించారుఅనుమతి లేకుండా లేదా విధించిన షరతులను ఉల్లంఘిస్తూ నిర్వహించే సభలు, ఊరేగింపులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారుఈ ఆదేశాలను పాటించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు మరియు ఈ ఆదేశాలను ఉల్లంఘించే వ్యక్తులు, గుంపుల గురించి వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారమివ్వాలని, చట్టసమ్మతంగా ఓటు హక్కు వినియోగించుకొని ఎన్నికలను ప్రశాంతంగా జరపడంలో సహకరించాలని సి ఐ హుజూర్నగర్ జి మత చరమందరాజుమ కోరినారు

# గిరిజన చిన్నారుల విద్య బలోపేతానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**- ఐటిడిఏపిఓ.బి రాహుల్**





చర్ల డిసెంబర్ 16(నిజం చెపుతాం) గిరిజన చిన్నారుల విద్యను పునాది నుండే బలోపేతం చేయడానికి ఎన్నో సంస్కరణలు చేపట్టడం జరిగిందని ఉపాధ్యాయులు ప్రత్యేక బాధ్యత తీసుకోని గిరిజన పిల్లల విద్యాభ్యాసం మెరుగుపడేలా పిల్లలకు అర్థమయ్యేలా చక్కటి విద్యా బోధన చేసి చిన్నారులు రాసే పదాలు తప్పులు లేకుండా క్రమ పద్ధతిలో రాసేలా చర్యలు తీసుకోవాలని, ఉద్దీపకం టు వర్క్ బుక్ లోని పదాలు చిన్నారులు సొంతంగా రాసే విధంగా ఉపాధ్యాయులు కృషి చేసినందుకు వారిని అభినందించడం జరిగిందని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం చర్ల మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలోని గ్రామాలైన వద్దిపేట, ఉంజుపల్లి గిరిజన సంక్షేమ శాఖ జిపిఎస్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రత్యేకంగా ఉపాధ్యాయుని పాత్ర పోషించి పిల్లల చేత బోర్డుపై అక్షరమాల మరియు అధికారుల యొక్క పేర్లు ఎలా రాయాలో పిల్లల చేత రాయించారు. ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు, చతుర్వేద పదాలు, గణితంలోని కూడికలు తీసివేతలు, ఇంగ్లీషు సంబంధించిన పదాలు పిల్లలను అడిగిన వెంటనే బోర్డుపై రాయడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన చిన్నారుల విద్యాభ్యాసం బలోపేతం చేయడానికి ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగిందని, చాలావరకు గిరిజన చిన్నారులు వర్క్ బుక్ లోని అంశాలు అర్థం చేసుకొని చదవడం, రాయడం చేస్తున్నారని, ఇంకా ఎవరైనా పిల్లలు వర్క్ బుక్కులోని అంశాలు అర్థం చేసుకోవడంలో వెనుకబడి ఉంటే సంబంధిత ఉపాధ్యాయులు వారిపై దృష్టి పెట్టి ప్రత్యేకంగా రాయించాలని ఉపాధ్యాయులకు సూచించారు.సంబంధిత ఎస్సిఆర్పీలు తప్పనిసరిగా వారి పరిధిలోని పాఠశాలలను ప్రతిరోజు పర్యవేక్షించాలని, ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వహణ ఏ పాఠశాలలో అయితే సక్రమంగా జరగడం లేదో గమనించి ఆ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రతిరోజు గిరిజన చిన్నారులకు ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు తప్పనిసరిగా ఉపాధ్యాయులు బోధించే విధంగా చూడాలని అన్నారు. అనంతరం చర్ల నుండి పూసుగుప్ప రోడ్డు మార్గంలోని రొట్టెటి వాగు బ్రిడ్జి నిర్మాణం 4 కోట్ల 30 లక్షల వ్యయంతో చేపడుతున్న పనులను పరిశీలించి నిర్మాణం పనులు నాణ్యతగా ఉండేలా చూడాలని, సకాలంలో బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయ్యేలా చూసి గిరిజనుల రాకపోకలకు తొందరగా వెసులుబాటు కల్పించేలా కాంట్రాక్టర్లు త్వరితగతిన పనులు చేయించి సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ టి ఏ శ్రీనివాస్, ఎస్ సి ఆర్ పి జయ ప్రకాష్, ఉపాధ్యాయులు రాజ్ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కుష్ఠు వ్యాధి నిర్ధారణ గురించి అవగాహన కార్యక్రమం

నాగారం డిసెంబర్ 16.నిజం చెపుతాం...ఈ నెల 18 వ తేదీ నుండి 31 వ తేదీ వరకు నిర్వహించే కుష్ఠు వ్యాధి కేసుల అనుమానిత నిర్ధారణ కార్యక్రమం గురించి అరోగ్య సిబ్బంది కి, ఆశ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ యనగందుల నాగరాజు మాట్లాడుతూ ప్రతి ఇంటింటికీ ఆశ కార్యకర్తలు వెళ్ళి స్పర్శ లేని రాగి రంగు మచ్చలను గుర్తించడం జరుగుతుందని ఎవరైనా వ్యాధి బారిన పడితే సకాలంలో గుర్తించి వారికి యం. డి. టి. చికిత్స ద్వారా వైద్యం అందించి నట్లయితే కుష్ఠు వ్యాధి పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. వ్యాధి ముదిరినట్లైతే అంగవైకల్యం ఏర్పడుతుందని,ప్రజలు వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మాలోతు బిచ్చు నాయక్, డాక్టర్ హర్ష వర్ధన్, హెచ్. ఈ విమలమ్మ. పి హెచ్ ఎన్ అరుణ కుమారి, సుజాత,సూపర్ వైజర్ రామచంద్ర , నజియా, సరస్వతీ,యాదగిరి, ప్రవీణ్ రెడ్డి అరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు



# నర్సింహులగూడెంలో ఘణంగా గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలు



నాగారం డిసెంబర్ 16.నిజం చెపుతాం నాగారం మండల పరిధిలోని నర్సింహుల గూడెం లో తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత యంగ్ అండ్ డైనమిక్ లీడర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ జన్మదిన న్ ం ద్ ం్ బ. ం గా న ర్సి ం హు ల గూ డె ం మంగళవారం గ్రామంలో కేక్ కట్ చేసి మిఠాయిలు ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో నాగారం మండల పార్టీ ఉపాధ్యక్షులు చెన్నబోయిన సైదులు మరియు యూత్ నర్సింహులగూడెం యూత్ సభ్యులు బాలు, వేణు ,శ్రీను ,రాజు మహేష్,తదితురులు పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# సిపిఐ సర్పంచ్ మండవ జయమ్మ వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఐ జిల్లా కార్యదర్శి

కోదాడ, డిసెంబర్ 16(నిజం చెపుతాం ) కోదాడ చిలుకూరు మండల పరిధిలోని నారాయణపురం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి మండల జయమ్మ వెంకటేశ్వర్లు సర్పంచిగా ఎన్నికైన సందర్భంగా మంగళవారం కమ్యూనిస్టు పార్టీ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ఆయన నివాస గృహములో మర్యాదపూర్వకంగా కలిసి శాలువుతో సర్పంచి దంపతులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ ఈ సందర్భంగా బెజవాడ మాట్లాడుతూ పేదల పార్టీ కమ్యూనిస్టు పార్టీ గెలుపుతో గ్రామం అభివృద్ధి చెందుతుందని తెలిపారు అలాగే నిరుపేదల పక్షాన నిలిచి సమస్యల పరిష్కారానికి పోరాడుతున్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని గుర్తు చేశారు జయమ్మ ఆధ్వర్యంలో గ్రామం అభివృద్ధి




చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు తెలిపారు. సంఘం రాష్ట గ్రామ కమ్యూనిస్టు పార్టీ నాయకులు సోమ గాని విష్ణు గౌడ్ రాజశేఖర్ కొండ కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# మూడవ విడత ఎన్నికలకు పకడ్బందీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు






డిసెంబర్ 16 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) మూడవ విడత పంచాయతీ ఎన్నికల కొరకు వెయ్యి మంది పోలీస్ అధికారులు సిబ్బందితో భారీ బందోబస్తు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాల మోహరింపు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి అని ఎన్నికల భద్రతపై రాజీ లేదు పోలీస్ యంత్రాంగానికి దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఐపీఎస్ 17న జరగనున్న మూడవ విడత భైంసా సబ్ డివిజన్ లో జరగనున్న ఎన్నికలు శాంతియుత వాతావరణంలో నిష్పక్షపాతంగా భద్రత చర్యలను పకడ్బందీగా చేపట్టామని జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు పంచాయితీ ఎలక్షన్ బందోబస్తు సందర్భంగా జిల్లా ఎస్పీ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ పోలీస్ అధికారులకు సిబ్బందికి ప్రత్యేక దిశ నిర్దేశాలు జారీ చేశారు ప్రతి గ్రామంలో శాంతిభద్రతలు క్షుణ్ణంగా పర్యవేక్షించేలా బలగాలను నియోజకవర్గాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు ఎన్నికల కేంద్రాల వద్ద క్రిటికల్ సాధారణ ఆధారణ అత్యంత సున్నిత ప్రాంతాలుగా గుర్తించి అదనపు బలగాలను మోరించినట్లు ఆమె తెలిపారు ఎన్నికల సమయంలో ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు తావుంచకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పి స్పష్టం చేశారు ప్రజలు అభ్యర్థులు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు జిల్లాలోని పోలీస్ అధికారులకు బందోబస్తు తమ తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని ప్రజాస్వామ్య స్థానిక సంస్థల ఎలక్షన్ అయినా ప్రశాంతంగా నిర్వహించే దిశ నిర్దేశం కట్టుదిట్టంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఐపీఎస్ తోపాటు భైంసా ఏ ఎస్పి రాజేష్ మీనా ఇన్స్పెక్టర్లు ఆర్ఐలు ఎస్సైలు ఆర్ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు

# ముక్రా( బీ) గ్రామ సర్పంచ్ ఖాతున్ భి ఖదీర్‌లకు ఘన సన్మానం

**- మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు**

ఇచ్చోడ డిసెంబర్ 16(నిజం చెపుతాం): అదిలాబాద్ జిల్లా మాజీ ఎంపీ సోయం బాపూరావు క్యాంప్ కార్యాలయంలో ఇచ్చోడ మండలం ముక్రా (బీ) గ్రామ సర్పంచ్ ఖాతున్ భి ఖదీర్ లు మాజీ ఎంపీ సోయం బాపూరావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. దింతో నూతన గ్రామ సర్పంచ్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపరు. ఆయన వెంట మాజీ సర్పంచ్ కేశవ్, పటేల్ జంగు, సోంరావ్, తులసిరం, హుస్సేన్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల తర్వాత విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదు

**- మద్యం, బహుమతులు, డబ్బు ప్రలోభాలకు గురికాకూడదు, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి.**
**- రెచ్చగొట్టే వ్యాఖ్యలను చేయరాదు, రెచ్చిపోవద్దు, యువత భవిష్యత్తుపై దృష్టి సారించాలి.**



గుడిహత్నూర్ డిసెంబర్ 16(నిజం న్యూస్, రిపోర్టర్ ):గుడిహత్నూర్ మండలం సీతా గోంధి,తోషం గ్రామాల ప్రజలకు అవగాహన.ఎన్నికలు పూర్తయ్యేంతవరకు 144 సెక్షన్ అమలు.పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్లు, 200 మీటర్ల లోపు నియమాలను పాటించాలి.శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ జరగాలి.మొదటి, రెండవ విడతలో జిల్లా లో దాదాపు 60 కేసులు నమోదు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.జిల్లాలో మూడవ విడత గ్రామ పంచాయితీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. ఈరోజు ఉదయం గుడిహత్నూర్ మండలం సీతా గోంధి, తోషం లాంటి క్రిటికల్ పోలింగ్ లొకేషన్స్ సందర్శించి జిల్లా ఎస్పీ ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకోవాలని, ఎవరి బలవంతం ఓటు పై ఉండకూడదని తెలిపారు. ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను పూర్తి చేయాలని తెలిపారు. ఎన్నికల నియమాలను పాటించాలి తెలిపారు. ఎన్నికలలో రెచ్చగొట్టే వ్యాఖ్యలను చేయకూడదని, యువత రెచ్చిపోయి ఎలాంటి ఘటనలను చేయకూడదని తెలిపారు, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులను పెట్టిన వారిపై పోలీసు చర్యలు తప్పవన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్లు, 200 మీటర్ల వద్ద సూచించబడిన నియమాలను పాటించాలని తెలిపారు. గొడవలకు, అల్లర్లకు దూరంగా ఉండాలని, ఎలాంటి పరిస్థితుల్లోనైనా డయల్ 100 ద్వారా పోలీసు సహాయాన్ని సంప్రదించాలని తెలిపారు. ఎన్నికలలో క్యూ లైన్ పద్ధతిని పాటించాలని తెలిపారు, పోలింగ్ కేంద్రాలలోనికి సెల్ఫోన్లు, వాటర్ బాటిల్స్, ఇంకు బాటిల్స్,పెన్నులు, అగ్నికి సంబంధించినటు వంటివి వాటికి అనుమతులు ఉండవు. పోలింగ్ సమయంలో గుంపులు, గుంపులుగా తిరగడం, గొడవలకు దారి తీసేలా ప్రవర్తించడం చేస్తే చర్యలు తప్పవు. ఎన్నికల అనంతరం విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని తెలిపారు. టపాకాయలను వెలిగించకూడదని తెలిపారు. ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించాలని తెలిపారు. ఎన్నికలలో ఓటుకు మద్యం, బహుమతులు ఇవ్వడం నేరం అని, ఎక్కడైనా అక్రమ మద్యం పంచుతున్నట్లు సమాచారం ఉన్న డయల్ 100 ద్వారా సమాచారం అందించాలి అని తెలిపారు. ఎన్నికలలో కేసులు నమోదు చేయబడిన తర్వాత యువత భవిష్యత్తు సక్రమంగా ఉండదని తెలిపారు. ఎన్నికలలో సమస్యలు సృష్టించే వారిని బైండవర్ చేయడం జరిగిందని తెలిపారు. మొదటి, రెండవ విడతలో దాదాపు 140 మంది పై 60 కేసులు నమోదు అయినట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా పోలింగ్ స్టేషన్ పరిసర ప్రాంతాలలో గుంపులుగా ఉండడం, ఇళ్లలో ఉండడం, ప్రచారం చేయడం చట్ట విరుద్ధమన్నారు. మూడవ విడతలో 6 మండలాలలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్నట్లూ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదనపు గుడిహత్నూర్ ఎస్సై శ్రీకాంత్, ఇచ్చోడ ఎస్సై వి పురుషోత్తం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచులు అత్యధిక విజయాలు

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వ పటిమ సామర్థ్యం వల్లే ఈ విజయాలు సాధ్యమైనయని**
**- నిర్మల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కూచాడి శ్రీహరి రావు**

డిసెంబర్ 16 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వ పటిమ సమర్థతకు నిదర్శనంగా నిలిచాయని కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గం ఇంచార్జి కూచాడి శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. మొదటి, రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో నిర్మల్ నియోజకవర్గంలో 128 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 60 మంది సర్పంచులు, 19 మంది స్వతంత్రులు విజయం సాధించారని అన్నారు. మిగిత 49 మంది లో బిఆర్ఎస్, బీజేపీ సర్పంచులు ఎంత మంది ఉన్నారో వారే ప్రకటించాలని అన్నారు.అబద్ధపు మాటలకు అలవాటుపడ్డ బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి 80 స్థానాల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని మండిపడ్డారు. రాష్ట్రస్థాయి మీడియాను ఆకర్షించేందుకు నిర్మల్ జిల్లాలో అత్యధిక స్థానాల్లో బీజేపీ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారని బోగస్ ప్రచారాలు చేసుకోవడం మానుకోవాలని హెచ్చరించారు. మహేశ్వర్ రెడ్డికి దమ్ము ధైర్యం ఉంటే గెలుపొందిన సర్పంచుల జాబితాను విడుదల చేయాలని



డిమాండ్ చేశారు. 49స్థానాల్లో బీజేపీ, బీఆర్ఎస్ ఎన్ని గెలిచారో తేల్చుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గంలో స్పష్టమైన ఆదిక్యం వచ్చిందని, రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రెండు లక్షల మంది ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న మహేశ్వర్ రెడ్డి సండే ఎమ్మెల్యే నుండి మంత్లీ ఎమ్మెల్యేగా ప్రమోషన్ పొందాడని ఇప్పటికైనా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయాలని హితవు పలికారు. ఈ సమావేశంలో నిర్మల్ సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు సోమ భీమ్ రెడ్డి అబ్దుల్ హాది, సర్పంచులు అక్షర, సారంగాపూర్ సర్పంచ్ భూమన్న నర్సాపూర్ సర్పంచ్ ఇంద్రకరణ్ రెడ్డి, చించోలి సర్పంచ్ సాయన్న బాపబాపట్ల సర్పంచ్ రమేష్ పాక్ పట్ల సర్పంచ్ రమేష్ రెడ్డి, తోపాటు 22 మంది సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీపీలు మాజీ జడ్పీటీసీలు వివిధ మండలాల మండల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తిని కాపాడిన నిర్మల్ పోలీస్

డిసెంబర్ 16 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) విధుల్లో అప్రమత్తత చూపిన బ్లూ కోల్ట్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ లోకేశ్వరం మండలం రాయపూర్ కాండ్లీ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి కుటుంబ సమస్యల కారణంగా ఆత్మహత్యకు ప్రయత్నిస్తున్నట్లు హావర్గ గ్రామస్తుల నుండి సమాచారం అందింది.వెంటనే స్పందించిన విధుల్లో ఉన్న బ్లూ కోల్ట్ సిబ్బంది సంఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకొని, రెస్క్యూ చేసి సకాలంలో ఆ వ్యక్తిని రక్షించారు. అనంతరం పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చి, సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించి అవసరమైన సహాయ చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్, బ్లూ కోల్ట్ సిబ్బంది చూపిన



అప్రమత్తత, మానవత్వాన్ని అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాగే ప్రజల భద్రత కోసం అంకితభావంతో పనిచేయాలని అన్నారు

# బోథ్ న్యూ కాలనీలోని బిలాల్ కిరాణ దుకాణ యజమాని అజీమ్ వినూత్న ప్రయత్నం

నేరడిగొండ /బోథ్ డిసెంబర్ 16(నిజం న్యూస్, రిపోర్టర్ ):బోథ్ మండలం గతంలో ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు తమ 15వ వార్డు సమస్యలను పట్టించుకోలేదని ఆయన ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో, ఈసారి ఎన్నికల్లో ఓటు అడిగేందుకు వచ్చే అభ్యర్థులకు తన కాలనీ సమస్యలను స్పష్టంగా ఒక ప్లకార్డు మీద వ్రాసి చూపిస్తూ, గెలిచిన తర్వాత ఈ గల్లీ సమస్యలను తప్పనిసరిగా పరిష్కరిస్తాం. అని హామీ తీసుకుంటున్నారు. అంతేకాక, ఆ హామీపై అభ్యర్థుల సంతకాలు తీసుకుంటూ ప్రత్యేక హామీ పత్రాన్ని సిద్ధం చేస్తున్నారు. అభ్యర్థులు గెలిచిన తర్వాత హామీ నెరవేర్చకపోతే, వారి సంతకంతో ఉన్న ఆ హామీ పత్రాన్ని ఆధారంగా చేసుకుని జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయంలో పోరాటం చేస్తానని అజీమ్ స్పష్టం చేశారు.స్థానిక సమస్యల




పరిష్కారం కోసం ఓటర్లు ఈ విధంగా బాధ్యతాయుతంగా ముందుకు రావడం కాలనీ ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

# పోలింగ్ స్టేషన్స్, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, క్లస్టర్స్, రూట్ మొబైల్స్ లతో బందోబస్తు ఏర్పాటు

గుడిహత్నూర్ డిసెంబర్ 16(నిజం న్యూస్,రిపోర్టర్ ): గుడిహత్నూర్, బోథ్ పోలీస్ సిబ్బందికి సూచనలు151 గ్రామ పంచాయతీలలోని, 204 పోలింగ్ లొకేషన్లో ఎన్నికలు.జిపి ఎన్నికల్లో ఇప్పటివరకు దాదాపు 20 లక్షల విలువచేసే 2550 లీటర్ల మద్యం స్వాధీనం. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ఆదిలాబాద్ జిల్లా నందు మూడవ విడతలో 6 మండలాలలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు జిల్లా పోలీసు వ్యవస్థ పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ తెలియజేశారు. గుడిహత్నూర్, బోథ్ నందు ఉన్న బందోబస్తు సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా సూచనలు చేయడం జరిగింది. మూడవ విడతలో జిల్లా వ్యాప్తంగా భాగంగా 6 మండలాలలో ఎన్నికలు జరగనుండగా అందులో 37 క్లస్టర్లు, 25 రూట్ లతో, 151 గ్రామాల నందు 204 పోలింగ్ లొకేషన్లో ఎన్నికలు జరగనున్నాయి. అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా 938 మంది పోలీసు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. ఇప్పటివరకు జిల్లా ఎస్పీ స్వయంగా 43 గ్రామాల నందు ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించి, ప్రజలను ఓటు హక్కు పై అవగాహన కల్పించి నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రలోభాలకు గురి కాకూడదని తెలిపారు. ఈరోజు నుండి పోలింగ్ స్టేషన్లో పరిధిలో 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని, ప్రజలు గుమ్మిగూడి ఉండకుండా, గొడవలకు అల్లర్లకు దారి తీయకుండా ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకొని ఇళ్లకు చేరుకోవాలని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో సమస్యలు సృష్టించేటటువంటి వారిని, ఎన్నికలను గొడవలు సృష్టించే వారిని 756 మందిని బైండోవర్ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా 20 మంది వద్ద ఉన్న ఆయుధాలను సేఫ్ డిపాజిట్ చేయడం జరిగిందన్నారు. మూడు విడుదల బందోబస్తు నందు ఫారెస్ట్, టీజీఎస్పి, ఎసిటిపిసి సిబ్బంది



పాల్గొంటున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మూడు విడతలలో 128(33 మూడవ విడత) క్రిటికల్ పోలింగ్ లొకేషన్స్ ఉండగా అందులో ప్రత్యేకంగా స్పెషల్ పార్టీ బలగాలచే బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎటువంటి సమాచార వ్యవస్థ లేనటువంటి 31 (10 మూడవ విడత) షాడో ఏరియాలలో ప్రత్యేకంగా కమ్యూనికేషన్ వ్యవస్థ ద్వారా విహెచ్ఎఫ్ సెట్లను ఏర్పాటు చేయడం జరిగింది. బందోబస్తు ప్రక్రియలో 20 స్టాటిక్ ఫోర్స్(ఎస్సై స్థాయి అధికారులు) , పోలింగ్ స్టేషన్లో, క్లస్టర్లలో, రూట్ మొబైల్స్ లో, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటుచేసి ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ బందోబస్తు నందు ముగ్గురు అదనపు ఎస్పీలు, నలుగురు డిఎస్పీలు, 21 మంది సీఐలు, 48 ఎస్సై లతో, మహిళా సిబ్బంది, హోంగార్డ్స్, రిజర్వు సిబ్బంది, సాయుధ సిబ్బంది, స్పెషల్ పార్టీ బలగాలచే బందోబస్తు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు పూర్తి చేయడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం కఠినమైన చర్యలతో విధులను నిర్వర్తిస్తుందని తెలిపారు. ఎలాంటి సమాచారం అయినా డయల్ 100 ద్వారా పోలీసు సహాయాన్ని సంప్రదించవచ్చు అదేవిధంగా డబ్బు, మద్యం, బహుమతులు లాంటివి పంచే క్రమంలో పోలీసులకు సమాచారం అందించాలి, పోలీసులు వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు.ఎన్నికల నియమావళి ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు జిల్లాలో 1.5 కిలోల గంజాయి మరియు దాదాపు 20 లక్షల విలువ చేసే 2554 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకోవడం జరిగిందని, నగదు, మద్యం, డబ్బు బహుమతులకు ప్రయోగపడకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.జిల్లాలో ఇప్పటివరకు 70 కేసులలో 200 పై చిలుకు మందిపై కేసులు నమోదు అయినట్లు తెలిపారు. నియమావాలని కచ్చితంగా అమలు చేయాలని సూచించారు.

# విజయ్ దివాస్ 1971 యుద్ధ ఘన విజయం




డిసెంబర్ 16 (నిర్మల్ జిల్లా నిజం చెపుతాం ప్రతినిధి) ప్రతి సంవత్సరం డిసెంబర్ 16న దేశవ్యాప్తంగా విజయ్ దివాస్ను ఘనంగా జరుపుకుంటారు. 1971 ఇండో%-%పాకిస్తాన్ యుద్ధంలో భారతదేశం సాధించిన చారిత్రక విజయాన్ని, తూర్పు పాకిస్తాన్ విముక్తి పొంది బంగ్లాదేశ్ స్వతంత్ర దేశంగా అవతరించిన సందర్భాన్ని ఈ రోజు స్మరించుకుంటుంది. భాషా, సాంస్కృతిక అణచివేతకు గురైన తూర్పు పాకిస్తాన్ ప్రజలపై పాకిస్తాన్ సైన్యం జరిపిన దమనకాండతో శరణార్థుల సంక్షోభం తలెత్తగా, మానవతా దృక్పథంతో భారత్ ముక్తి బాహినికి మద్దతు ఇచ్చింది. డిసెంబర్ 3 నుంచి 16 వరకు సాగిన యుద్ధంలో భారత త్రివిధ దళాలు సమన్వయంతో మెరుపు దాడులు నిర్వహించాయి. తూర్పు ఫ్రంట్‌లో వేగవంతమైన దండయాత్రతో కేవలం 13 రోజుల్లోనే ఢాకా చుట్టుముట్టబడింది. డిసెంబర్ 16, 1971న ఢాకాలో పాకిస్తాన్ తూర్పు కమాండ్ అధిపతి జనరల్ నియాజీ నేతృత్వంలోని సుమారు 93,000 మంది సైనికులు భారత సైన్యానికి బేషరతుగా లొంగిపోయారు. ఇది రెండో ప్రపంచ యుద్ధం తర్వాత అతిపెద్ద సైనిక లొంగుబాటుగా చరిత్రలో నమోదైంది. ఈ విజయంలో ఫీల్డ్ మార్షల్ శామ్ మాణెక్‌షా వ్యూహాత్మక నాయకత్వం, జనరల్ జగ్జిత్ సింగ్ అరోరా తూర్పు కమాండ్ దండయాత్ర, అడ్మిరల్ ఎస్.ఎం. నందా నేతృత్వంలో నౌకాదళ ఆపరేషన్లు (ట్రైడెంట్, పైథాన్), ఎయిర్ చీఫ్ మార్షల్ పి.సి. లాల్ వైమానిక ఆధిపత్యం కీలక పాత్ర పోషించాయి. విజయ్ దివాస్ సందర్భంగా దేశవ్యాప్తంగా అమరవీరులకు నివాళులు అర్పిస్తూ, నేషనల్ వార్ మెమోరియల్ సహా సైనిక స్థావరాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ రోజు భారత సైనికుల ధైర్యం, త్యాగానికి చిరస్థాయిగా నిలిచే ప్రతీక.

# బీజేపీ నుండి బీఆర్ఎస్ పార్టీలోకి చేరిక!!





**- బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జి భూక్యా జాన్సన్ నాయక్ అధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా బిజెపి నుండి బీఆర్ఎస్ లోకి చేరిన మాజీ ఎంపీపీలు,నూతన సర్పంచ్,ఉపసర్పంచ్**

లుజన్నారం,డిసెంబర్ 16,(నిజం చెపుతాం న్యూస్)ఖానాపూర్ మండలం రాజుర గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపి గడ్డం రవి అలాగే సిరికొండ మాజీ ఎంపీపీ అమృత్ రావు జన్నారం మండల కార్మిక నాయకులు ముల్కల రాజారామ్,కడం పెద్దూర్ సర్పంచ్ విజయ్,పోచంపల్లి సర్పంచ్ కొడప రాజు,జాదవ్ అజయ్,సాయి కుమార్,బోనగిరి దేవేందర్ నూతన సర్పంచ్ లు బీఆర్ఎస్ పార్టీలో ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ అధ్యక్షతన కేటీఆర్ ఆధ్వర్యంలో జాయిన్ అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి వర్యులు కల్వకుంట్ల తారక రామారావు మాట్లాడుతూ..అధైర్య పడొద్దు..భవిష్యత్ మనదే..ముందుగా ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిచిన నూతన సర్పంచ్ లకు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు.కొద్ది ఓట్ల తేడాతో గెలుపు చివరి అంచు వరకు పోరాడిన గులాబీ సైనికులు అధైర్య పడవద్దు అని సూచించారు.భవిష్యత్తు అంతా మనదే.ఖానాపూర్ నియోజకవర్గ ప్రజల గుండెల్లో గులాబీ జెండాకీ ప్రత్యేక స్థానం,అభిమానం ఉందనడానికి గెలిచిన మన పార్టీ సర్పంచులు,వార్డుసభ్యులే నిదర్శనం అని చెప్పొచ్చన్నారు.ఖానాపూర్,కడం,పెంబి,దస్తూరబాద్,జన్నారం,ఉట్నూర్,సిరికొండ,ఇంద్రవెల్లి మండలాల పరిధిలోని గ్రామపంచాయతీలలో బీఆర్ఎస్ పార్టీకి బలమైన బలగం ఉంది.ప్రజల ఆదరణ పెద్ద ఎత్తున కలిగి ఉంది,అందుకు నిదర్శనమే నూటికి అరవై శాతం ఫలితాలు సాధించగలిగాం.54 గ్రామపంచాయతీలను సొంతం చేసుకున్నాం.స్వతంత్ర సర్పంచ్ లు కూడా ఈ రోజు బీఆర్ఎస్ పార్టీలో చేరడానికి వచ్చారన్నారు.చాలా వరకు గ్రామపంచాయతిలు "10 నుండి 15ఓట్లతో" సర్పంచ్ స్థానాలు కోల్పోయాం అని బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు నిరాశ నిస్పృహలకు లోను కావద్దని తెలియజేశారు.ఎన్నికలంటే గెలుపోటములు సహజం.కానీ ఫలితాల నుంచి విశ్లేషణలతో పాఠం నేర్చుకొని మళ్లీ కొత్త పోరాటానికి సిద్ధం కావడం యోధుల లక్షణం.అందుకే గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన మరియు ఓటమి చెందిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు పార్టీ కోసం కష్టపడిన నాయకులు,కార్యకర్తలు, సహకరించిన ప్రజలు ఎవరూ కూడా ఆవేదన చెందవద్దు.ఎందుకంటే ఎన్నికలంటే ఎన్నో అంచనాలు ఉంటాయి.అన్నింటిని అధిగమించి ప్రజల మనసు గెలుచుకోవడం ముఖ్యం.అందుకే బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అందరూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వారి అభిమానాలు మరింతగా పొందాల్సిన బాధ్యత మనకు ఉంది అన్నారు.ముఖ్యంగా పార్టీ పరంగా గెలిచిన సర్పంచులు,వార్డు సభ్యులు ప్రజలు మన పార్టీపై మనపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా గ్రామాల ప్రజలకు శక్తి వంచన లేకుండా సేవ చేయాలి.వారికీ కష్టాల్లో తోడుగా ఉండి సమస్యలను పరిష్కరించి సంతోషంలో భుజం తట్టి ప్రోత్సహించాల్సిన కర్తవ్యం మనపై ఉంది అన్నారు.అలాగే ఓడిపోయిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆవేదన చెందవద్దు.ప్రజల అభిమానం మరింతగా చూరగొనేందుకు ప్రయత్నం చేయాలి.మనల్ని అభిమానించి గెలుపు అంచు వరకు తీసుకొచ్చిన ప్రజలకు అండగా నిలబడాలి.వారి రుణం తీర్చుకునేందుకు పార్టీ పరంగా వారికోసం కొట్లాడాలి.ప్రస్తుతం గ్రామపంచాయతీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను పరిశీలిస్తే భవిష్యత్తు గులాబీ జెండాదే అన్న వాస్తవం అందరికీ అవగతమవుతుంది.ముఖ్యంగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచులు,వార్డు సభ్యులకు మద్దతుగా నిలిచి ఓటేసి ఆదరించిన ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మావలలో నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ ఘన సన్మానం

**- కాంగ్రెస్ ముఖ్య నాయకుడు బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో**

ఇచ్చోడ డిసెంబర్ 16(నిజం చెపుతాం): రెండవ విడత ఎన్నికలలో విజయం సాధించిన మావల సర్పంచ్ ఉప సర్పంచ్ లకు ప్యూర్ డైరీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎండి అన్సర్ ఘనంగా సన్మానించారు. మంగళవారం అదిలాబాద్ జిల్లా మావలలో సర్పంచ్ చంద్రశేఖర్ ఉప సర్పంచ్ అడేలు లను మావల అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ ను అదేవిధంగా ఉప సర్పంచ్ ను ప్యూర్ డైరీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎండి అన్సర్ ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్యూర్ డైరీ మేనేజర్ సునీల్ ,అండ్ సేల్స్ మేనేజర్ రాకేష్ , సిబ్బంది సుశీల్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



# మూడో విడత ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**

**- అబ్జర్వర్ సమక్షంలో పోలింగ్ సిబ్బంది మూడవ ర్యాండమైజేషన్ పూర్తి**

నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 16 ( నిజం చెపుతాం)గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో మూడో విడతలో ఎన్నికలు జరుగ నున్న మక్తల్, మాగనూరు కృష్ణా, నర్వ, ఊట్కూరు మండలాల పోలింగ్ సిబ్బంది మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సిక్తా పట్నాయక్ జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలు సీతాలక్ష్మి సమక్షంలో నిర్వ హించారు.ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ నిర్వహించిన ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్లు నిశితంగా పరిశీలించారు. ఒక్కో మండ లం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. అయితే నామినేషన్ల ఉపసం హరణ నాటికే ఏకగ్రీవమైన సర్పంచ్, వార్డు స్థానాలతో కూడిన గ్రామ పంచాయతీలకు పోలింగ్ జరపాల్సిన అవసరం లేకపోవడం వల్ల ర్యాండమైజేషన్ 1ప్రక్రియ నుంచి మినహాయింపు కల్పిం చారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తది తర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. రెండవ విడతలో 920 పోలింగ్ కేంద్రాల పరి ధిలో ఎన్నికల పోలింగ్ జరు గనుండగా, 20 శాతం అద నంగా సిబ్బందిని రిజర్వ్ లో ఉంచుతూ ర్యాండమైజేషన్ జరిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.



# నాగార్జున చేతుల మీదుగా స్కై వాకర్ ఆర్థోపెడిక్ రోబోటిక్ సిస్టమ్ ప్రారంభం





సోమాజిగూడ, డిసెంబర్ 16, (నిజం చెప్తాం): అమెరికా కేంద్రంగా ఉన్న మైక్రోపోర్ట్ ఆర్థోపెడిక్స్ ఐఎన్సి సహకారంతో హైదరాబాద్‌లోని అరెటే హాస్పిటల్స్ మోకాలి మార్పిడి శస్త్రచికిత్స కోసం స్కై వాకర్ ఆర్థోపెడిక్ రోబోటిక్ సిస్టమ్ను ప్రారంభించింది. ఈ సాంకేతికతను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మొదటిసారి ప్రవేశపెట్టిన వైద్య సంస్థగా అరెటే హాస్పిటల్స్ నిలిచింది. ఇది ఆరోగ్య రంగంలో ఒక కీలక మైలురాయిగా చెప్పవచ్చు. ఈ కార్యక్రమానికి సినీ నటుడు 'కింగ్' నాగార్జున అక్కినేని ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా అరెటే హాస్పిటల్స్ క్రిటికల్ కేర్ మెడికల్ డైరెక్టర్ %డ% హెచ్‌ఓడీ డాక్టర్ పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రోగులకు నిజమైన మార్పు తీసుకొచ్చే ఆవిష్కరణలను సమగ్రంగా అమలు చేయడమే ఆరేట్ హాస్పిటల్స్ లక్ష్యమన్నారు. స్కైవాకర్ ప్రారంభం క్లినికల్ ఎక్సలెన్స్ వైపు మా ప్రయాణంలో మరో మైలురాయి అన్నారు. తెలుగు రాష్ట్రాలలో ఈ సాంకేతికతను మొదటగా అందించినందుకు గర్వంగా ఉందన్నారు. అరెటే హాస్పిటల్స్ పాజిటివిటీ, సమర్థత, నైపుణ్యం అనే మూలసూత్రాలపై నిర్మితమై ఉందని చెప్పారు. ఆధునిక వైద్య సాంకేతికతను స్వీకరించడం మా హృదయంలో ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్థోపెడిక్స్ ఆర్థ్రోస్కోపీ, స్పోర్ట్స్ ఇంజురీస్, రోబోటిక్ %డ% జాయింట్ రీప్లేస్మెంట్ సర్జరీ, అరెటే హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ ప్రభాత్ రెడ్డి లక్కిరెడ్డి మాట్లాడుతూ స్కైవాకర్ రోబోటిక్ సిస్టమ్ జాయింట్ లైన్ రీకన్‌స్ట్రక్షన్, లిగమెంట్ బ్యాలెన్సింగ్‌కు రియల్‌టైమ్ డేటాను అందిస్తుందన్నారు. నైట్రాక్స్ ఎవాల్యూషన్ ఇంప్లాంట్ అత్యుత్తమ స్థిరత్వం, పని తీరును ఇస్తుందన్నారు. స్కైవాకర్తో చేసిన ప్రారంభ కేసుల్లోనే మెరుగైన రికవరీ, మంచి రేంజ్ ఆఫ్ మోషన్, అద్భుతమైన ఫంక్షనల్ ఫలితాలను గమనించామని చెప్పారు. స్కై వాకర్ ఆర్థోపెడిక్ రోబోటిక్ సిస్టమ్. ది నైట్రాక్స్ ఎవాల్యూషన్ ఇంప్లాంట్ కలిసి పని చేసేలా ప్రత్యేకంగా రూపొందించారు. ఈ ఆధునిక కలయిక మోకాలి జాయింట్ అమరికలో సబ్-మిల్లీమీటర్ స్థాయి కచ్చితత్వం, నిశితత్వాన్ని అందిస్తుంది. దీనికి ప్రత్యక్ష ఉదాహరణ.. ఆధునిక రోగుల అవసరాలకు అనుగుణంగా హిప్ మరియు మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలను పునర్నిర్వచించడమే దీని లక్ష్యం. "ఫుల్ ఫంక్షన్, ఫాస్టర్" సాధనలో వైద్యులకు మద్దతు అందిస్తుంది. అరెటే హాస్పిటల్ గచ్చిబౌలి, హైదరాబాద్‌లో ఉన్న అరెటే హాస్పిటల్స్ 250 పడకలతో కూడిన క్వాటర్నరీ కేర్ మల్టీ-స్పెషాలిటీ ఆసుపత్రి. ఆంకాలజీ, కార్డియాక్ సైన్సెస్, న్యూరోసైన్సెస్, ఆర్థోపెడిక్స్, ప్రివెంటివ్ హెల్త్ తదితర విభాగాల్లో సమగ్ర వైద్య సేవలు అందిస్తోంది. నమ్మదగిన, రోగి కేంద్రిత వైద్య సేవలను అందించడమే దీని లక్ష్యం. రోబోటిక్ సిస్టమ్ స్కై వాకర్ ఆర్థోపెడిక్ రోబోటిక్ సిస్టమ్ ప్రపంచంలోనే ఏకైక ట్రూ %-% మీడియల్ పీవోట్ టెక్నాలజీ ఆధారిత సర్జికల్ ప్లాట్‌ఫామ్. ఇది నైట్రాక్స్ ఎవాల్యూషన్ ఇంప్లాంట్ తో కలిసి పనిచేస్తూ మోకాలి జాయింట్ అలైన్‌మెంట్‌లో అత్యంత ఖచ్చితత్వం, వేగవంతమైన రికవరీ, దీర్ఘకాలిక ప్రయోజనాలను అందిస్తుందని తెలిపారు.

# విధి నిర్వహణతోపాటు వృద్ధ ఓటర్లకు సాయం చేస్తున్న పోలీసులు




నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 16 ( నిజం చెపుతాం)గ్రామపంచాయతీ రెండవ విడత ఎన్నికల్లో మానవతా సేవలో పోలీసులు వృద్ధులు, వికలాంగులకు చేయూతనిస్తూన్నారు. నారాయణపేట, దామరగిద్ద ధన్వాడ మరికల్ మండలాల పరిధిలో జరుగుతున్న గ్రామపంచాయతీ రెండవ విడత ఎన్నికల సందర్భంగా ఆదివారం పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తుతో పాటు ప్రజలకు సహాయం చేస్తూ పోలీసులు తమ సేవలను మరింత విస్తరించారు.ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలకు వచ్చిన వృద్ధ, వికలాంగ ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు పోలీసులు ప్రత్యేక శ్రద్ధ చూపించారు. కర్రలు పట్టుకుని నెమ్మదిగా వచ్చేవారికి చేయి పట్టుకొని సహాయం చేయడం, వీల్‌చైర్‌పై వచ్చిన వికలాంగులను బూత్ వరకు తీసుకెళ్లడం, నీళ్లు అందించడం, క్యూలో నిలబడలేని వారికి ముందుగా సహాయం చేసేలా మార్గనిర్దేశం చేయడం వంటి సేవాభావంతో విధులు నిర్వహిస్తున్నారు.జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు ఎన్నికల విధుల్లో పాటించాల్సిన కోడ్ ఆఫ్ కండక్ట్ను పూర్తి స్థాయిలో పాటిస్తూ, ప్రజలు ఎటువంటి భయం లేదా ఒత్తిడి లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని చర్యలు చేపట్టారు.వృద్ధులు, వికలాంగులకు పోలీసుల ఈ సేవలు స్థానిక ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాయి. ఎన్నికల రోజున బందోబస్తుతో పాటు మానవతా దృక్పథంతో సేవలందించడం ద్వారా పోలీసులు ప్రజలకు చేరువై సేవాస్ఫూర్తిని మరొకసారి చాటిచెప్పారు.

# బిజెపి ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు ఘన సన్మానం

**- అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలి.**

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్.**



నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 16 ( నిజం చెపుతాం)నారాయణపేట మండలం జాజాపూర్ లో ఆదివారం రెండో విడత పంచాయితీ ఎన్నికల్లో విజయం సాధించిన బిజెపి ఉప సర్పంచ్, వార్డు సభ్యులను సోమవారం జిల్లా బిజెపి అద్యక్షుడు సత్య యాదవ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు.అలాగే గెలుపు కోసం కృషి చేసిన బిజెపి నాయకులను సన్మానించారు.ఉప సర్పంచ్ కే.లక్ష్మన్న, వార్డు సభ్యులు రత్నమ్మ,పి.అరుణ,సిరిగిరి శిరీష,కే.రవికుమార్ లను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించి ఆదర్శంగా నిలవాలని సూచించారు. పోటీ చేసిన 5 వార్డుల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించిన నాయకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బి.కిష్టప్ప,మాజీ వైస్ ఎంపిపి.రామకృష్ణ గౌడ్ ,మాజీ ఎంపిటిసి అర్.ప్రభాకర్,జిల్లా నాయకులు ఎల్.విఠల్ రావు,గ్రామ అద్యక్షుడు గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామానికి సేవ చేసే భాగ్యం కలిపించిన పోతిరెడ్డిపల్లి ప్రజలకు ధన్యవాదాలు

**- సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్**



ఆత్మకూర్(ఎం) డిసెంబర్ 16(నిజం చెపుతాం) ఆత్మకూరు మండలం పోతిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన నాగుల సత్యనారాయణ సర్పంచ్ గా భారీ మెజార్టీతో గెలుపొందరు.వారు మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేసే అవకాశం కలిపించారు.ప్రజాసేవ నా లక్ష్యం గ్రామాన్ని అన్నిరంగాలలో ముందుకు తీసుకెళ్తా నా గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన కార్యకర్తలు ఓట్లు వేసిన గ్రామ ప్రజలకు ధన్యవాదములు తెలిపారు.

# భర్తపై గృహ హింస కేసు: రూ.100 కోట్లు కోరిన నటి సెలినా జైట్లీ

బాలీవుడ్ నటి సెలినా జైట్లీ తన భర్త, ఆస్ట్రియాకు చెందిన హోటల్ వ్యాపారి పీటర్ హాగ్‌పై ముంబై కోర్టులో గృహ హింస కేసు దాఖలు చేశారు. 15 ఏళ్ల తమ వైవాహిక జీవితంలో భర్త నుంచి శారీరక, మానసిక, లైంగిక వేధింపులు ఎదుర్కొన్నానని ఆమె ఆరోపించారు. పరిహారంగా రూ.100 కోట్లతో పాటు, నెలకు రూ.10 లక్షల భరణం ఇప్పించాలని ఆమె కోర్టును అభ్యర్థించారు.హిందుస్థాన్ టైమ్స్ కథనం ప్రకారం, సెలినా జైట్లీ నవంబర్ 25న అంధేరి మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో ఈ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం, ఇరుపక్షాలనూ తమ ఆదాయ వివరాలతో కూడిన

# ఆలేరు ప్రభుత్వాసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలి - సిపిఎం డిమాండ్

ఆలేరు డిసెంబర్ 16 (నిజం చెపుతాం)ఆలేరు ప్రభుత్వాసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ఆలేరు మెయిన్ రోడ్డుపై సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్,మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ మాట్లాడుతూ ఆలేరు ప్రభుత్వాసుపత్రి ప్రస్తుతం ఈ ప్రాంత ప్రజల అవసరాలను తీర్చే స్థాయిలో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలేరు ప్రభుత్వాసుపత్రికి సమీపంలోని ఇతర మండలాలు,జిల్లాల నుంచి కూడా అనేక మంది రోగులు వైద్య సేవల కోసం వస్తున్నారని,జాతీయ రహదారి సమీపంలో ఉండడం వల్ల రోడ్డు ప్రమాదాల బాధితులు ఆసుపత్రికి తరలించబడుతున్నప్పటికీ,అవసరమైన వైద్య సదుపాయాలు లేకపోవడం వల్ల కేవలం ప్రాథమిక చికిత్స మాత్రమే అందించి జిల్లా కేంద్రం లేదా హైదరాబాద్‌కు పంపాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. గుండె సంబంధిత వ్యాధులు,పక్షవాతం వంటి అత్యవసర పరిస్థితుల్లో కీలకమైన 'గోల్డెన్ అవర్'లో సరైన చికిత్స అందక అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. గత శాసనసభ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆలేరు ప్రభుత్వాసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసి,ఈ




ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యే గారిపై ఉందన్నారు. ప్రభుత్వ విప్‌గా ఉన్న ఎమ్మెల్యే ప్రభుత్వంతో చర్చించి వెంటనే ఆలేరులో వంద పడకల ప్రభుత్వాసుపత్రి ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు సూదగాని సత్య రాజయ్య,మొరిగాడి రమేష్,నల్ల మాస తులసయ్య,వడ్డేమాన్ బాలరాజు,జూకంటి పౌలు,గనగాని మల్లేశం,తాళ్లపల్లి గణేష్,కాసుల నరేష్,సంగీ రాజు,యాసారపు ప్రసాద్,దండు నాగరాజు,బర్ల సిద్దులు,ఎండి.అమీర్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం






**- వి.రజని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 16 (నిజం చెపుతాం)బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.రజని అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ బాల్య వివాహాల నిషేధ చట్టం ప్రకారం మైనర్ల వివాహాలకు సహకరించిన ప్రతి ఒక్కరు శిక్ష అర్హులు అవుతారని తెలిపారు. అదేవిధంగా ఫోక్సో చట్టం గురించి వివరిస్తూ ఫోక్సో జెండర్ న్యూట్రల్ యాక్ట్ కాబట్టి మైనర్ బాల బాలికలపై లైంగిక వేధింపులు చేసిన వ్యక్తులు ఫోక్సో చట్ట ప్రకారం శిక్షఅర్హులు అవుతారని తెలియజేశారు. అదేవిధంగా పదవ తరగతి విద్యార్థులను ప్రణాళికను ఏర్పాటు చేసుకుని పరీక్షలకు చదవడం వలన మంచి మార్కులు సాధించవచ్చని సూచించారు. మరియు విద్యార్థులు వినోదం, సందేశాత్మకమైన,నీతి కథలు వంటి పుస్తకాలను చదవడం వలన సమయస్ఫూర్తి పెరుగుతుందని తెలియజేశారు. మరియు ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ రఘు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు నూర్జాన్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జీవో 36 అమలు కోరుతూ సహకార ఉద్యోగుల ధర్నా.





**- 2019 ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్**

**- 22న డిసిసిబి బ్యాంకువద్ద ధర్నాను జయప్రదం చేయాలని పిలుపు**

కాకినాడ, డిసెంబర్ 16 (నిజం ప్రతినిధి):జిల్లా సహకార కార్యాలయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు జిల్లా సహకార కార్యాలయం వద్ద ఉద్యోగులు సిఐటియు ఆధ్వర్యంలో జీవో నెంబర్ 36 తక్షణ అమలు కోరుతూ ధర్నా నిర్వహించి, డిసిఓ శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సహకార ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కే. ఆదినారాయణ, సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి మాట్లాడుతూ, 2019 పేరివిజన్ తక్షణం అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఉద్యోగులకు గ్రాడ్యుటీ చెల్లించాలని, 62 సంవత్సరాలకు పదవీ విరమణ వయసు జీవోను అన్ని సహకార సంస్థల్లో అమలుచేయాలని, 2019లో చేరిన ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని అనేక సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ సంఘాలతో వేతన ఒప్పందం జరిగి అనేక సంవత్సరాలు గడుస్తున్నా అమలు చేయకుండా ఉద్యోగులను మోసం చేస్తున్నారని విమర్శించారు. 2019లో విడుదల చేసిన జీవో నెంబర్ 36 ప్రకారం హెచ్‌ఆర్ పాలసీ అమలు చేసేంతవరకు సహకార ఉద్యోగులు పోరాటాలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ నెల 22న డిసిసిబి బ్యాంకువద్ద జిల్లా ధర్నాను జయప్రదం చేయాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు. అప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే నిరవధిక సమ్మెకు వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, సహకార ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నరసరాజు, జిల్లా కోశాధికారి జి.అప్పలరాజు, అగ్రహారం రెడ్డి, చంటిబాబు, కోలంకి రాము, డి.సుబ్బారావు, గోవిందరెడ్డి, చిట్టియ్య, వొమ్మంగి గణేష్ తదితర సంఘ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# శానిటేషన్ కార్మికులను చులకనగా చూడొద్దు వారిని గౌరవించండి

**- రంగాయ మెడికల్ కాలేజ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ శానిటేషన్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక..**

కాకినాడ, డిసెంబర్ 16 (నిజం ప్రతినిధి):కాకినాడ రంగరాయ య మెడికల్ కాలేజ్ జిల్లా పనిచేస్తున్న శానిటేషన్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ద్వితీయ మహాసభ సోమవారం సాయంత్రం కాకినాడలో స్థానిక సాంబమూర్తి నగర్, రెవెన్యూ కాలనీ రోడ్, దుర్గమ్మ గుడి పక్కన పి.ఆర్ వనమాడి కాటవేణి అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శానిటేషన్ కార్మికులకు రంగరాయ మెడికల్ కాలేజీ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ 2021 లో ప్రథమ మహాసభ జరిగిందని, ఇది ద్వితీయ మహాసభ అని, సమాజంలో, మెడికల్ కాలేజీలలో శానిటేషన్ చేస్తున్న కార్మికులను గౌరవించాలని, చులకనా భావంతో చూడొద్దని, వారు మనలాంటి మనుషులేనా సంగతి మర్చిపోవద్దని,వారిని ఎవరైనా చులకనగా చూస్తే సహించేది లేదని, వారికి రావలసిన అన్ని సౌకర్యాలు కొరకు ప్రశ్నించి సాధించుకుంటామని ప్రసాద్ అన్నారు. మహాసభ అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. యూనియన్ గౌరవ అధ్యక్షులుగా తోకల ప్రసాద్ ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి. అధ్యక్షులు: వనమాడి కాటవేణి, వైస్ ప్రెసిడెంట్ ఒల్ల శెట్టిశివ కుమార్, ఉపాధ్యక్షులు వర్రే మోహన్, బంగారు రంగరాజు, ప్రధాన కార్యదర్శి: భూపతి శివ వరప్రసాద్, జాయింట్ సెక్రెటరీ ఆకు రాసి రామలక్ష్మి, కార్యదర్శులు




ఎం.జానకి, కే.సత్య, కోశాధికారి ములికి పార్వతి, కమిటీ మెంబర్స్: ఆంటోనీ, రామారావు, మంగ తదితరులను నూతన కమిటీగా ఎన్నుకోవడం జరిగింది.





# ఎన్నికలకు పటిష్టమైన పోలీసు భద్రత

## 1300 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భారీ బందోబస్తు

**- జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్**

**- పోలింగ్ నుంచి ఫలితాల వెల్లడి వరకు పోలీసుల కఠిన పర్యవేక్షణ**

**- పోలింగ్ కేంద్రాల వద్ద పూర్తి రక్షణ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు**

**- అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా కఠిన పర్యవేక్షణ**

**- ప్రశాంత ఎన్నికల కోసం రాత్రింబవళ్లు విధుల్లో పోలీసులు**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 16 (నిజం చెపుతాం)గ్రామ పంచాయతీ చివరి ఘట్టం మూడవ విడత ఎన్నికలు జిల్లాలో పూర్తిగా ప్రశాంతంగా, నిర్భయంగా, పారదర్శకంగా జరిగేలా పోలీసుశాఖ అత్యంత పటిష్టమైన భద్రతా ప్రణాళికను అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్. తెలిపారు. మొదటి,రెండవ విడతల ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవంతంగా ముగియడంలో పోలీసు అధికారులు, సిబ్బంది ప్రదర్శించిన క్రమశిక్షణ, అప్రమత్తత ప్రశంసనీయమని పేర్కొన్నారు. అదే స్థాయిలో మూడవ విడతలో పెబ్బేర్, పానగల్, వీపనగండ్ల, చిన్నంబావి, శ్రీరంగాపూర్, మండలాలలో మొత్తం 87 గ్రామపంచాయతీలకు గాను 06 గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. మిగిత మొత్తం 81 గ్రామపంచాయతీలకు 1300 మంది పోలీసు అధికారులు సిబ్బందిచే ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రకాల పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని ప్రతి ఒక్కరు బాధ్యతతో విధులు నిర్వహించి ఎన్నికల విజయానికి తోడ్పడాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..మూడవ విడత ఎన్నికల సందర్భంగా పోలింగ్, కౌంటింగ్, ఫలితాల వెల్లడి వరకు ఎన్నికల భద్రత అనేది సమష్టి బాధ్యతని విధుల్లో ఉన్న సిబ్బంది సమయస్ఫూర్తితో, అప్రమత్తంగా వ్యవహరించాలని, పోలింగ్ ప్రారంభం నుంచి ఫలితాల వెల్లడి వరకు ప్రతి నిమిషం జిల్లావ్యాప్తంగా పోలీసుల కఠిన పర్యవేక్షణ కొనసాగుతుందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా జిల్లా వ్యాప్తంగా 1300 మంది పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పూర్తి రక్షణతో పాటు 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) ను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. మస్యాత్మక, సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా బృందాలు, మొబైల్ ప్యాట్రోలింగ్, చెక్‌పోస్టులు నిరంతరం పనిచేస్తున్నాయని వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు ఎలాంటి భయం లేకుండా ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసు శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని, ప్రతి పోలింగ్ కేంద్రంలో సహాయక సిబ్బంది అందుబాటులో ఉంటారని ప్రజాస్వామ్యాన్ని బలపరిచే ఈ కీలక సమయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఎలాంటి అనుమానాస్పద ఘటనలు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు. శాంతియుత ఎన్నికలు భద్రమైన ప్రజాస్వామ్యం లక్ష్యంగా పోలీసు సిబ్బంది రాత్రింబవళు అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నారని ఎస్పీ తెలిపారు. విజయోత్సవ ర్యాలీలు, బైక్ ర్యాలీలు, డీజేలు, బాణాసంచాకు ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు

# ఉత్సాహంగా మోడరన్ ప్రైమరీ విద్యార్థుల విజ్ఞానయాత్ర

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... డిసెంబర్ 16..నిజం చెపుతాం న్యూస్...ప్రతీ అకాడమిక్ ఇయర్ నందు నిర్వహించే విజ్ఞానయాత్రలో భాగంగా ఏబీసీ మోడరన్ ప్రైమరీ విద్యార్థులు మంగళవారం కడియం నర్సరీలు,ధవళేశ్వరం బ్రిడ్జి,కాటన్ బ్యారేజ్, గోదావరి నది పరివాహక ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ ఎ. రమాదేవి మాట్లాడుతూ... విద్యార్థులను తరగతి గదులకే పరిమితం చేయకుండా ప్రతి అకాడమిక్ ఇయర్ వివిధ ప్రాంతాలకు ఫీల్డ్ ట్రిప్ ద్వారా తీసుకుని వెళ్తున్నట్లు పేర్కొన్నారు. ఈ విధమైన విజ్ఞాన యాత్రల ద్వారా విద్యార్థుల్లో కుతూహలం,ఆసక్తి పెరిగి అభ్యాసన ప్రక్రియ మరింత మెరుగవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీసీ మోడరన్ ప్రైమరీ స్టాఫ్,విద్యార్థులు పాల్గొన్నారు.




# మంత్రి సుభాష్ ప్రజా దర్బార్ కు వెల్లువెత్తిన అర్జీదారులు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం),చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో....డిసెంబర్ 16.. నిజం చెపుతాం న్యూస్... ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమ, మంగళవారాల్లో నిర్వహించిన ప్రజా దర్బార్ కు విశేష స్పందన లభించింది. రామచంద్రపురం నియోజవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలుతో మంత్రి క్యాంపు కార్యాలయం కిటకిటలాడింది. గత సోమవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కు 800 అర్జీలు రాగా, మంగళవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కు 950 వరకూ అర్జీలు అందాయి. మంత్రి సుభాష్ తో పాటు, వివిధ శాఖల అధికారులు, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, బిజెపి నాయకులు దూడల శంకర్ నారాయణ, కె గంగవరం, కాజులూరు మండలాల టిడిపి అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, చవ్వాకుల నారాయణమూర్తి, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, జనసేన అధ్యక్షులు చిర్రా రాజకుమార్ లు పాల్గొన్నారు. సోమవారం నాడు రామచంద్రపురం, రామచంద్రపురం రూరల్ మండలాల వారికి నిర్వహించగా, మంగళవారం కాజులూరు, కె గంగవరం మండలాల ప్రజలకు ప్రజా దర్బార్ నిర్వహించారు. దివ్యాంగుల పెన్షన్, దివ్యాంగ ఉపకరణాలు, కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు, ముఖ్యమంత్రి సహాయ నిధి, ఇళ్ల స్థలాలు, ఉద్యోగ అవకాశాలు, స్మశాన వాటికలు, డంపింగ్ యార్డ్స్ తదితర సమస్యలపై అధికంగా అర్జీలు అందాయి. మంత్రి సుభాష్ స్వయంగా ఆర్జీలు పరిశీలించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులును ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే లక్ష్యంతో ముఖ్యమంత్రి,చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, అర్జీ నమోదు చేసి, దాని పరిష్కారం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటూ, ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపుతామని పేర్కొన్నారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ప్రజాదర్బార్లో స్వీకరించిన అర్జీలు తక్షణం పరిష్కారం చూపి కూటమి ప్రభుత్వానికి అధికారులు మంచి పేరు తీసుకురావాలని



కోరారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ డి ఈ రాంబాబు, కాజులూరు తహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్, మండల ప్రజా పరిషత్ అధికారి జె. రాంబాబు, కె. గంగవరం ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్సై లక్ష్మణ్ , ఉపాధి భవన్ ఇన్చార్జి కీర్తి, వివిధ శాఖల అధికారులు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాదర్బార్ లో మంత్రి సుభాష్ ఔదార్యం...**

ప్రజాదర్బార్లో ఉదయం నుంచి అర్జీలు స్వీకరించిన మంత్రి సుభాష్ కొంతమంది అర్జీదారుల కష్టాలు చూసి మానవతా దృక్పథంతో పలువురికి ఆర్థికంగా సహాయం అందించారు. చోడవరం కు చెందిన అయినవిల్లి సత్యవతి మానసిక వ్యాధితో బాధపడుతుండగా మంత్రి సుభాష్ ఆమెకు రూ. 10 వేలు చెక్కు అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. అలాగే తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న అముజూరు గ్రామానికి చెందిన సాక చిన బంగారాజు కు రూ. 3 వేలు ఆర్థిక సహాయం, నిత్యవసర వస్తువులు అందజేశారు. అలాగే రామచంద్రపురం కు చెందిన నడిపల్లి సత్యనారాయణ ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతూ ప్రజా దర్బార్ కి వచ్చారు. అతని ఆరోగ్య సమస్య తెలుసుకొని నెలకు సరిపడా అవసరమైన మందులు కొని అందించారు. కేవలం అర్జీలు తీసుకోడానికే పరిమితం కాకుండా, మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం చేయడం పట్ల అటు అధికారులు, ఇటు అర్జీదారులు మంత్రి సుభాష్ మంచితనానికి ఆనందం వ్యక్తం చేశారు. అలాగే అర్జీ దారుల కోసం ప్రత్యేక వైద్య శిబిరం,మందులు,అర్జీదాలకు భోజన సదుపాయం కల్పించి ప్రజల మన్ననలుపొందారు.

# మహబూబాబాద్ జిల్లా సీసీటీవీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా ఇరుకుల్ల రాజేష్ నియామకం

మహబూబాబాద్,16,డిసెంబర్,జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్ర సీసీటీవీ వర్కర్స్ యూనియన్ హైదరాబాద్‌లోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో, రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ సాళ్ల సందీప్ మంగళవారం (15-12-2025) ఇరుకుల్ల రాజేష్‌ను మహబూబాబాద్ జిల్లా తెలంగాణ



సీసీటీవీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా నియమించారు. ఈ నియామకం నేటి నుంచి ఐదు సంవత్సరాల కాలానికి వర్తిస్తుందని పత్రిక ప్రకటనలో తెలిపారుఈ సందర్భంగా రాజేష్‌కు స్నేహితులు, బంధుమిత్రులు, తోటి వ్యాపారస్తులు అభినందనలు తెలియజేశారు.

# కాంగ్రెస్ లోకి క్యూ కడుతున్న ఇండిపెండెంట్ సర్పంచులు

**- కాంగ్రెస్ లోకి క్యూ కడుతున్న ఇండిపెండెంట్ సర్పంరాజాపూర్, నవాబుపేట, మిడ్జిల్ నుంచి భారీగా చేరికలు**

**- పార్టీలోకి 6 మంది సర్పంచులతో సహా డిప్యుటీలు, వార్డు మెంబర్లు**



జడ్చర్ల డిసెంబర్ 16 (నిజం చెపుతాం)నియోజకవర్గంలో కొనసాగనున్న చేరికల పరంపర కొత్తగా గెలిచిన సర్పంచులను పార్టీలో చేరాలని ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమన్న అనిరుధ్ రెడ్డి నియోజకవర్గంలో ఇండిపెండెంట్ (స్వతంత్ర్య) అభ్యర్థులుగా బరిలో నిలబడి సర్పంచ్ లుగా, వార్డు మెంబర్లుగా గెలుపొందిన వారు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ లోకి క్యూ కడుతున్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి నాయకత్వంలోనే తమ గ్రామాలను అభివృద్ధి చేసుకుంటామని ముందుకు వస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం రాజాపూర్, నవాబుపేట, మిడ్జిల్ మండలాలకు చెందిన పలువురు సర్పంచ్ లు, వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీలోకి చేరగా అనిరుధ్ రెడ్డి వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. రాజాపూర్ మండలంలోని చెన్నవెల్లి, కల్లేపల్లి, నవాబుపేట మండలంలోని లింబ్యా తాండ, కొల్లగుట్ట తాండ, మిడ్జిల్ మండలంలోని వెలుగొమ్ముల గ్రామాల నుంచి ఈ చేరికలు భారీగా జరిగాయి. రాజాపూర్ మండలంలోని చెన్నవెల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ పానుగంటి యాదగిరి, డిప్యుటీ సర్పంచ్ భార్గవి శేఖర్ రెడ్డి, వార్డు సభ్యులు పానుగంటి శంకర్ స్వామి, పిట్టెల శివకుమార్, రాయగడ మణెమ్మ, తిరుపతి రెడ్డి, కే.రమ్యా రెడ్డి, ఆర్.శేఖర్ రెడ్డి, శివలీల ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. అలాగే కల్లేపల్లి సర్పంచ్ కాట్రావత్ చందర్, ఉప సర్పంచ్ కుమ్మరి శేఖర్, వార్డు సభ్యులు కాట్రావత్ సుశీలా జానీసింగ్, సీహెచ్ చిన్న, జటావత్ తిరుపతి, కావలి రోజా, నేనావత్ మాధవి, పలుగుగుట్ట తాండా సర్పంచ్ శంకర్ బాబు, కూడా కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. అలాగే నవాబుపేట మండలంలోని వెంకటేశ్వర తాండ సర్పంచ్ లింబ్య నాయక్, కొల్లగుట్ట తాండ ఉప సర్పంచ్ రవి అనిరుద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తమ గ్రామాల సమస్యలను వారు ఎమ్మెల్యేకు వివరించి వాటిని పరిష్కరించడానికి కావాల్సిన నిధులను మంజూరు చేయాల్సిందిగా ఎమ్మెల్యేకు విజప్తి చేయడంతో వెంకటేశ్వర తాండ అభివృద్ధికి రూ.25 లక్షలు, కొల్లగుట్ట తాండ అభివృద్ధి కి రూ.20 లక్షలు చొప్పున మంజూరు చేస్తామని అనిరుధ్ రెడ్డి వారికి హామీ ఇచ్చారు. మిడ్జిల్ మండలం వెలుగొమ్ముల గ్రామ సర్పంచ్ సువర్ణ గోవర్ధన్ రెడ్డి , మంగళగడ్డ తాండా సర్పంచ్ చందు నాయక్, ఉప సర్పంచ్ జటావత్ శీను నాయక్ కూడా ఈరోజు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్తగాపార్టీలోకి చేరుతున్న సర్పంఛ్ లు, వార్డు మెంబర్లకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు కూడా హాజరయ్యారు. పార్టీలోకి చేరండి, గ్రామాలు అభివృద్ధి చేసుకుందాం:కాగా ప్రస్తుతం పార్టీలో చేరిన వాళ్లే కాకుండా ఇంకా రాజాపూర్, నవాబుపేట, మిడ్జిల్, ఊర్కొండ మండలాల్లో ఇండిపెండెంట్ అభ్యర్థులుగా గెలుపొందిన పలువురు సర్పంచ్ లు, వార్డు మెంబర్లు కూడా తమకు టచ్ లో ఉన్నారని, కాంగ్రెస్ పార్టీలోకి ఈ చేరికల పరంపర కొనసాగుతుందని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేసారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయనే సత్యాన్ని ప్రజలు గుర్తించారని అభిప్రాయపడ్డారు. కొత్తగా సర్పంచులు గా గెలిచిన వారు కాంగ్రెస్ పార్టీలోకి చేరాలని ఆహ్వానించారు. రాజకీయాల కంటే అభివృద్ధికి తాను ప్రాధాన్యత ఇస్తానని పార్టీలోకి చేరే వారిని మన:స్ఫూర్తిగా ఆహ్వానిస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలోకి చేరి గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని పేర్కొన్నారు.చులు

# నర్సంపేట నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవం





నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి డిసెంబర్ 16(నిజం న్యూస్)నర్సంపేట నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ నూతన పార్టీ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, నర్సంపేట మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పలువురు ప్రముఖ నేతలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యులు శ్రీ గరికపాటి మోహన్ రావు, మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీరా సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వడ్డేపల్లి నర్సింహ రాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, అజ్మీరా శ్రీను, పార్లమెంట్ కో-కన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి, నల్లబెల్లి మండల అధ్యక్షులు తడక వినయ్, రంగాపురం సర్పంచ్ ఓరుగంటి మాధురి-రాజు, బీజేపీ సీనియర్ నాయకులు కూనమళ్ళ పృథ్వి రాజ్, వనపర్తి మల్లయ్య, శీలం సత్యనారాయణతో పాటు జిల్లా నాయకులు, వివిధ మండలాల సీనియర్ నాయకులు, ప్రధాన కార్యదర్శులు, కమిటీ సభ్యులు, వివిధ మోర్చాల నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైల్వే మెగా మెయింటెనెన్స్ డిపో పరిశ్రమ సాధనకై అఖిలపక్ష సమావేశం



మహబూబాబాద్,16,డిసెంబర్, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)బుధవారం ఉదయం10 గంటలకు సిపిఎం జిల్లా కార్యాలయంలో అఖిలపక్ష రాజకీయ పార్టీల సమావేశం సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి వెల్లడి ఇటీవల 908 కోట్లతో మానుకోట జిల్లాకు మంజూరి అయిన రైల్వే మెగా మెయింటెనెన్స్ డిపో పరిశ్రమ ఇతర ప్రాంతాలకు తరలించే కుట్రలను నిరసిస్తూ మరియు రైల్వే పరిశ్రమ సాధనకై రేపు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సిపిఎం ఆఫీస్ లో అఖిలపక్ష రాజకీయ పార్టీల సమావేశం నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి ఒక ప్రకటనలో తెలిపారు ఈ సమావేశంలో సిపిఐ సిపిఎం కాంగ్రెస్ టిడిపి బీఎస్పీ, సిపిఐ ఎంల్ న్యూ డెమోక్రసి,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తదితర పార్టీలు ప్రజాసంఘాలు పాల్గొని భవిష్యత్తు పోరాటాలు మరియు పరిశ్రమ సాధన కోసం కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు ఈ సమావేశంలో రాజకీయ పార్టీలు మరియు ప్రజా సంఘాలు పాల్గొనాలని విజయ సారధి తెలిపారు ముఖ్యంగా పరిశ్రమ ను వేరే ప్రాంతాలకు తరలించే కుట్రలు జరుగుతున్నాయని వాటిని అడ్డుకుంటామని విజయ సారధి తెలిపారు రైల్వే డిపో ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంతంలో 20వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు దొరుకుతాయని తెలిపారు ముఖ్యంగా గతంలో బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఇస్తామని నాణ్యత లేదని నాడు కిషన్ రెడ్డి తెలంగాణకు దోకా మాటలు చెప్పాడన్నారు వెంటనే రైల్వే డిపో పరిశ్రమను జిల్లా కేంద్రంలో ప్రారంభించాలని లేకపోతే దశల వారి ఆందోళనలు చేస్తామని ముఖ్యంగా రేపు జరగబోయే సమావేశం ప్రాధాన్యత కూడిందని రాజకీయ పార్టీలు పాల్గొనాలని విజయ సారధి తెలిపారు.

# మూడవ విడత గ్రామపంచాయితీ ఎన్నికలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు






మహబూబాబాద్, 16,డిసెంబర్, క్రైం రిపోర్టర్ (నిజం న్యూస్) జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డాక్టర్ శబరీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, జిల్లాలో జరగనున్న మూడవ విడత గ్రామపంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా విస్తృత పోలీస్ భద్రతా చర్యలు చేపట్టారు. ఏజెన్సీ ప్రాంతాలైన గంగారం, కొత్తగూడ మండలాల్లో బ్యాలెట్ బాక్సుల రవాణా మార్గాలను సమగ్రంగా పరిశీలించి, బాంబ్ స్క్వాడ్ సహకారంతో ఆర్ఓపీ, యాంటీ సబటేజ్ చెక్‌లు నిర్వహించారు. ఎన్నికల సమయంలో ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ, పోలింగ్ సామగ్రి సురక్షితంగా కేంద్రాలకు చేరేలా అన్ని విభాగాల సమన్వయంతో చర్యలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. శాంతిభద్రతల కోసం నిరంతర గస్తీ కొనసాగిస్తామని వెల్లడించారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎల్‌సీడీసీ శిక్షణ - హెచ్‌పీవీ టీకా కార్యక్రమంపై అవగాహన





**- డిప్యూటీ డి ఎం - హెచ్ ఓ డాక్టర్ ప్రకాష్ సందర్శన - వైద్య సిబ్బందికి కీలక సూచనలు**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి డిసెంబర్ 16(నిజం న్యూస్)ఖానాపురం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డి ఎం %డ% హెచ్ ఓ డాక్టర్ ప్రకాష్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందికి జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఎల్‌సీడీసీ (లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్)పై శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ, ఈ నెల 18 నుండి 31 వరకు ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించి, ఎవరికైనా మొద్దుబారిన మచ్చలు, స్పర్శ లేని మచ్చలు, ఊదా రంగు మచ్చలు, నర్వ్ ఇన్వాల్వ్మెంట్ ఉన్న వారిని గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారికి పంపిస్తారని తెలిపారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి వెంటనే మందులు మింగించడం జరుగుతుందని వివరించారు. కుష్టు వ్యాధి వల్ల వచ్చే అంగవైకల్యాన్ని నివారించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని, ఇందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాయని చెప్పారు.ఈ క్యాంపుల్లో ఆశా కార్యకర్తలు మరియు వైద్య సిబ్బంది పాల్గొంటారని పేర్కొన్నారు. అదేవిధంగా సబ్ సెంటర్లలో యథావిధిగా వ్యాక్సినేషన్ కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఎల్‌సీడీసీ సర్వేను ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు ఆశా కార్యకర్తలు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పల్లె డాక్టర్ సునీత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య, హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి, ఫార్మసీ ఆఫీసర్ శ్రీనివాస చారి, నర్సింగ్ ఆఫీసర్లు చిన్ని సబిత, హెల్త్ అసిస్టెంట్ గొడిశాల భాస్కర్తో పాటు అన్ని సబ్ సెంటర్ల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్

**- మూడో విడత ఆరు మండలాల్లో పోలింగ్**

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో**



మహబూబాబాద్,16,డిసెంబర్,జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)గ్రామపంచాయతీ ఎన్నికలు - 25 మూడవ విడత ఎన్నికలు జరిగే (6) మండలాలు డోర్నకల్, గంగారం, కొత్తగూడ,కురవి, మరిపెడ సిరోలు, రేపు (అనగా) డిసెంబర్ 17, ఎన్నికల నిర్వహణ కోసం మండల కేంద్రాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి బ్యాలెట్ బాక్స్ లు, సామాగ్రి పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది.కురవి మండల కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు కురవి సబిత, డోర్నకల్ ప్రత్యేక అధికారి నర్సింహమూర్తి, సిరోలు మండలం ప్రత్యేక అధికారి విజయ నిర్మల, మరిపెడ మండలం ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, గంగారం మండల ప్రత్యేక అధికారి వెంకట రమణ, తదితరులు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎన్నికల సిబ్బంది కి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ కి ఆరు లక్ష రూపాయలు విరాళం ఇచ్చిన లక్ష్మారెడ్డి



జడ్చర్ల డిసెంబర్ 16, (నిజం చెపుతాం) సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందర్భంగా సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో లక్ష విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఆర్యులు తన వంతుగా తన ఒక సంవత్సరం పెన్షన్ ఆరు లక్షల రూపాయలు ఫౌండేషన్కు విరాళం అందజేశారు . ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉ పాధ్యాయురాలుగా భారతదేశంలోని స్త్రీలందరికీ చదువు రావాలని స్త్రీ విద్య కోసం తన జీవితాన్ని అంకితం చేసి మహిళల జీవితాల్లో, దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన విద్యాదాత చదువుల తల్లి క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే చిహ్నంగా లక్ష విగ్రహాలు పంపిణీ చేస్తున్న సందర్భంగా ఉడతా భక్తిగా ఆ మహనీయురాలి విగ్రహాలకు 6 లక్షల రూపాయలు విరాళంగా ఇస్తున్నారని చాలా సంతోషంగా ఉందని ఆయన తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. సావిత్రిబాయి పూలే ఫౌండేషన్కు హృదయపూర్వకంగా సహకరించిన డాక్టర్ సి. లక్ష్మారెడ్డి గారికి సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ చైర్మన్ మీనిగా గోపి బోయ, ఫౌండేషన్ సీఈవో సి పరమేశ్వరి సంతోషాన్ని వ్యక్తం చేశారు ధన్యవాదాలు తెలియజేశారు. 195 వ జయంతి సందర్భంగా వంద మంది ఉ త్తమ ఉపాధ్యాయులకు మరియు 95 మంది సంఘ సేవకులకు సన్మానం చేసి సావిత్రిబాయి పూలే గారి విగ్రహాన్ని అందజేయడం జరుగుతుంది అదే సందర్భంగా 134 బీసీ కులాల సంఘ అధ్యక్షులకు సన్మానం చేసి సావిత్రిబాయి పూలే గారి విగ్రహాలను అందజేయడం జరుగుతుంది. మరియు రాష్ట్ర మంత్రులు అందరికీ కూడా సన్మానించి సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని అందజేయడం జరుగుతుంది. ప్రత్యేక ఆకర్షణగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ముఖ్య అతిథిగా హాజరై తన చేతుల మీదుగా సావిత్రిబాయి పూలే గారీ ఆడియో, వీడియో ప్రారంభించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు.

# వేకువజామునే ప్రజలను కలిసిన,రామగుండం శాసనసభ్యులు







**- సమస్యలను సవినయంగా వింటూ పరిష్కరించిన ఎమ్మెల్యే**

**- భవిష్యత్తుపై ప్రజలకు భరోసా కల్పించిన ఎమ్మెల్యే**

రామగుండం డిసెంబర్ 16,(నిజం న్యూస్)గోదావరిఖని:రామగుండం కార్పొరేషన్ పరిధి గోదావరిఖని పట్టణం లోని,పలు డివిజన్లలో మంగళవారం తెల్లవారుజామునే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పర్యటించారు.బైక్ పై వెళ్లి ప్రజలను కలిసి, భవిష్యత్తుపై భరోసా కల్పించారు.సీఎం రేవంత్ రెడ్డి నిర్దేశించిన ప్రజా పాలన నేపథ్యంలో.. ఇంటింటికి,గడపగడపకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి వివరించారు.ప్రజల వద్దకు వెళ్లి వారు చెప్పే సమస్యలను సవినయంగా ఉంటూ పరిష్కరించే దిశగా..అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పట్టణంలోని సిక్కుల వాడా,లక్ష్మీ నగర్,కళ్యాణ్ నగర్ పరిసర ప్రాంతాలలో బైక్ పై తిరుగుతూ...ప్రజలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ...మీ కుటుంబంలో ఒకడిగా ఉండే తనకు ఎప్పటికప్పుడు సమస్యలు వివరించాలని సూచించారు.అనంతరం వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నామని పేర్కొన్నారు. ప్రధానంగా..పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. ఇల్లు లేని వారికి ఇంటి సదుపాయాన్ని కల్పించడంతోపాటు, ఆయా ప్రాంతాలలో డ్రైనేజీ,రోడ్లు,స్ట్రీట్ లైట్స్,మంచినీటికి సరఫరాకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేస్తున్నామన్నారు. అభివృద్ధి దిశగా వెళ్లే తనకు అడ్డంకులు ఎన్ని ఎదురైనా ఎదుర్కొని ప్రజా శ్రేయస్సు ధ్యేయమని పేర్కొన్నారు.ఎక్కడ ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. తాత్కాలికంగా జరిగే కొన్ని ఇబ్బందులకు భవిష్యత్తులో..శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.డివిజన్ స్థాయిలో ఎలాంటి సమస్యలు లేకుండా పరిష్కరిస్తున్నామన్నారు. అయితే ఇందుకోసం కోట్లాది రూపాయల నిధులను కూడా సమీకరించామని అన్నారు.ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అనుచరులు ఉన్నారు.

# సింగరేణి కి బొగ్గు గనులను కేటాయించకుంటే ఆందోళనలు చేపడతాం

రామగుండం డిసెంబర్ 16,(నిజం న్యూస్)సింగరేణి పరిరక్షణ కోసం అన్ని కార్మిక సంఘాలు,రాజకీయ పార్టీలు మరియు కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు కలిసి రావాలి.యువ కార్మికులు తమ భవిష్యత్ కోసం ఉద్యమాల్లో పాల్గొనాలి.ప్రైవేటు వారికి బొగ్గు బ్లాక్ టెండర్ వచ్చినా అడ్డు కుంటాం.సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య.సింగరేణి లో.. యాజమాన్యం గుర్తించిన బొగ్గు బ్లాక్ లను సింగరేణి కి ఇవ్వకుండా టెండర్ ప్రక్రియ ద్వారా..ప్రైవేటు సంస్థలకు ఇస్తే బొగ్గు తవ్వకాల ను అడ్డుకుంటామని,సింగరేణి పరిరక్షణ సమితి పేరుతో అన్ని కార్మిక సంఘాల ను, రాజకీయ పార్టీలను, కోల్ బెల్ట్ శాసనసభ్యుల తో కలిసి పోరాటాలు, ఉద్యమాలు చేస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు.మంగళవారం ఆయన గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన ప్రెస్ మీట్ లో పాల్గొని మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాక్ లను సింగరేణి కి ఇవ్వకుండా టెండర్ ప్రక్రియ ద్వారా..ఆదాని గ్రూప్,ఏ.ఎం.ఆర్, మెగా క్రిష్ణా రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వం కు చెందిన జెన్ కో సంస్థ లు టెండర్ లో పాల్గొనేందుకు టెండర్ ఫారాలు కొనుగోలు చేశారని ఆయన ఆరోపించారు.సింగరేణి బొగ్గు బ్లాక్స్ ప్రైవేటు కు వెళితే సింగరేణి మనుగడ కుంటుపడుతుందని, కార్మికులు,అధికారులు భవిష్యత్తు అంధకారంలోకి వెళుతుందని ఆయన పేర్కొన్నారు.సింగరేణి కి చెందిన బొగ్గు గనులు దక్కాలంటే కోల్ బెల్ట్ ఎమ్మెల్యే లు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పై ఒత్తిడి చేయాలని ఆయన కోరారు,అదేవిధంగా సింగరేణి లో ఉన్న అన్ని కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు సింగరేణి పరిరక్షణ సమితి పేరుతో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం అన్ని




రాజకీయ పార్టీలు,యూనియన్ లు చేసిన పోరాటాల ను స్ఫూర్తి తో సింగరేణి లో ఉద్యమాలు చేయడం వల్ల సింగరేణి మనుగడ కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.ఇంకా ఈ సమావేశంలో.. ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్,ఏఐటియుసి ఆర్జీ త్రీ బ్రాంచి కార్యదర్శి మందల రాంచంద్రారెడ్డి, నాయకులు సిర్ర మల్లికార్జున్,దాసరి శ్రీనివాస్,ఇజ్జగిరి రాజు, దాసరి అనిల్,ఆజీం పాషా,ఆకుల సురేష్, కీర్తి శేఖర్,దేవేందర్ రెడ్డి, బొల్లి శ్రీనివాస్,దోరగండ్ల మల్లయ్య,ఎర్రగొల్ల చేరాలు ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పీకేఓసిడిప్ సైడ్ ఎక్స్టెన్షన్ బ్లాక్‌ను సింగరేణి సంస్థే పొందాలి

**- ఐ ఎన్ టి యు సి డిమాండ్**

రామగుండం డిసెంబర్ 16, (నిజం న్యూస్) ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ ఆదేశానుసారం,స్థానిక ఆర్ జి-1 ఏరియాలోని,ప్రెస్ క్లబ్‌లో ఆర్ జి-1 వైస్ ప్రెసిడెంట్ సదానందం అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో,ముఖ్య అతిథిగా హాజరైన ఐ ఎన్ టి యు సి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా.. ఆయన మాట్లాడుతూ,సింగరేణి కొలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్ సి సి ఎల్) సంస్థ త్వరలో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ (మినిస్ట్రీ ఆఫ్ కోల్) నిర్వహించనున్న బొగ్గు బ్లాక్‌ల వేలంలో పీకే ఓ సి డిప్ సైడ్ ఎక్స్టెన్షన్ బ్లాక్‌ను తప్పనిసరిగా పొందేందుకు పాల్గొనాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ 14వ/24వ ట్రాంచ్‌లో మొత్తం 41 బొగ్గు బ్లాక్‌లను వేలానికి పెట్టగా,అందులో పీకే ఓ సి డిసైడ్ ఎక్స్టెన్షన్ బ్లాక్‌ను కూడా లిస్ట్ చేసినట్లు తెలిపారు.ఈ బ్లాక్ విస్తీర్ణం సుమారు 607 హెక్టార్లు కాగా,దాదాపు 60 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నట్లు అంచనా ఉందని పేర్కొన్నారు.ప్రస్తుతం మణుగూరు ఏరియాలో పీకే ఓ సి,ఎం ఎన్ జీ వో సి మరియు కొండాపురం యుజి మైన్స్ నడుస్తున్నాయని, వీటిలో ఎం ఎన్ జి ఓ సి మైన్‌కు కేవలం ఒక సంవత్సరం మాత్రమే జీవితం మిగిలి ఉండగా,పీకే ఓ సి మైన్‌కు సుమారు 6 సంవత్సరాల జీవిత కాలమే ఉన్నదని తెలిపారు. అంతేకాకుండా..ఎం ఎన్ జీవో సి ఫేజ్-1కు సంబంధించిన ఫారెస్ట్ ల్యాండ్ అనుమతులు ఇంకా రావాల్సి ఉన్న నేపథ్యంలో,పీకే ఓసి మైన్ కూడా త్వరలో..ముగిసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితుల్లో పీకే ఓ సి డిప్సైడ్ ఎక్స్టెన్షన్ బ్లాక్‌ను సింగరేణి సంస్థ ఆక్షన్‌లో పొందితే,పీకే ఓసి మైన్ జీవిత కాలం సుమారు మరో 20 సంవత్సరాలు పెరుగుతుందని,తద్వారా మణుగూరు ఏరియాలో బొగ్గు ఉత్పత్తి కొనసాగడం, కార్మికుల ఉద్యోగ భద్రత,అలాగే ప్రాంతీయ ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతాయని స్పష్టం చేశారు.ఈ బ్లాక్‌ను ఇండిపెండెంట్‌గా నడపడం సాధ్యం కాదని, ఇక్కడ తవ్వే ఓవర్‌బర్డెన్ (ఓబి) మట్టిని,పీకే ఓసి మైన్ వాయిడ్స్‌లోనే డంప్ చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఒకవేళ ప్రైవేట్ సంస్థలకు ఈ బ్లాక్ అప్పగిస్తే, ఎస్ సి సి ఎల్ బౌండరీ మరియు పీకే ఓ సి డి ఎక్స్టెన్షన్ బ్లాక్ మధ్య




ప్రత్యేక బౌండరీ ఉంచాల్సి రావడం వల్ల సుమారు 50 శాతం బొగ్గు రిజర్వులు తీయలేని పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.అలాగే డిప్ సైడ్ ఓబి తీయడానికి ప్రైవేట్ భూములు సేకరించాల్సి రావడంతో వ్యయం భారీగా పెరుగుతుందని అన్నారు.కాబట్టి ఈ బ్లాక్‌ను సింగరేణి సంస్థే నడిపితేనే ఆర్థికంగా ప్రయోజనకరమని, ఇప్పటికే మణుగూరు ఏరియాలో ఉన్న సిహెచ్ పి,రవాణా సదుపాయాలు మరియు మౌలిక వసతులు పూర్తిగా ఉపయోగపడటం వల్ల ఖర్చులు తగ్గి ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు.అందువల్ల,సింగరేణి సంస్థ తన దీర్ఘకాల భవిష్యత్,కార్మికుల ఉద్యోగ భద్రత, తెలంగాణ రాష్ట్ర ఆర్థిక ప్రయోజనాల దృష్ట్యా పీకే ఓసి డిసైడ్ ఎక్స్టెన్షన్ బ్లాక్‌ను తప్పనిసరిగా వేలంలో పాల్గొని పొందాలని,ఐ ఎన్ టి యు సి పక్షాన డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.ప్రైవేట్ వ్యక్తులకు లేదా సంస్థలకు ఈ బ్లాక్ అప్పగించే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ,అన్ని సంఘాలను కలుపుకుని పోరాటం చేస్తామని హెచ్చరించారు.అలాగే సింగరేణిలో పేరుకుపోయిన పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో..ఐ ఎన్ టి యు సి రీజినల్ జనరల్ సెక్రటరీ ఆరెపల్లి శ్రీనివాస్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం కృష్ణ,బ్రాంచ్ నాయకులు,పిట్ నాయకులు మరియు మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ను సన్మానించిన గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు..

రామగుండం డిసెంబర్ 16,( నిజం న్యూస్) సింగరేణి ఆర్జీ వన్ ఏరియా కు మొదటి సారిగా పర్యటనకు వచ్చిన సింగరేణి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పి. బాలరాజు ను గుర్తింపు సంఘం ఏఐటియుసి డిపార్ట్మెంట్ కార్యదర్శి రెడ్డి వెంకట స్వామి పూలబోకె అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం అర్జీ వన్ ఎస్ అండ్ పి సి కార్యాలయంలో.. జరిగిన కార్యక్రమంలో నూతనంగా బాధ్యతలు తీసుకొని తొలిసారిగా అర్జీ వన్ ఏరియా పర్యటనకు వచ్చిన సందర్భంగా.. చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ బాల్ రాజ్ భద్రతా సిబ్బంది పనితీరు, విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యలు,సౌకర్యాలు తదితర అంశాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి,జూనియర్ ఇన్స్పెక్టర్ చంద శ్రీనివాస్,మహమ్మద్ అక్బర్ అలీ,జమెదార్ బి.తిరుపతి,ఆఫీస్ సూపరింటెండెంట్ భాస్కర్,సెక్యూరిటీ విభాగం ఇంటెలిజెన్స్ రాధాకృష్ణ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# 3వ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం..






**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- 85 గ్రామ పంచాయతీలు, 636 వార్డులలో పోలింగ్ నిర్వహణ**

**- ఎన్నికల విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలి**

**- మూడవ విడత ఎన్నికలు జరిగే మండలాల్లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

రామగుండం డిసెంబర్ 16,( నిజం న్యూస్)పెద్దపల్లి జిల్లాలో 3వ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సర్వ ఏర్పాట్లు సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మూడవ విడత పంచాయతీ ఎన్నికలు జరిగే పెద్దపల్లి, సుల్తానాబాద్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు,ఓదెల మోడల్ స్కూల్, ఎలిగేడు మండలంలోని, ఎంపిడిఓ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను అదనపు కలెక్టర్ డి.వేణు తో.. కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి,ఎలిగేడు, సుల్తానాబాద్ ఓదెల మండలాల లోని 91 గ్రామ పంచాయతీలు, 852 వార్డులలో 3వ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదల చేశామని,6 గ్రామ పంచాయతీలు, 215 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని,ప్రస్తుతం 85 గ్రామ పంచాయతీలు, 636 వార్డులలో పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఎల్పోలింగ్ బృందాలు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి సంబంధిత సామాగ్రి సరి చూసుకొని బయలు దేరాలని,గ్రామాలలో ఉదయం 7 గంటలకు సకాలంలో పోలింగ్ ప్రారంభించాలని, ప్రతి 2 గంటలకు రిపోర్ట్ పంపాలని అన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత లంచ్ త్వరగా పూర్తి చేసుకుని, మధ్యాహ్నం రెండు గంటల వరకు కౌంటింగ్ ప్రారంభించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఉప సర్పంచ్ ఎన్నికలు సైతం అదే రోజు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. 67 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పరిధిలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అధికారులు తమ ఎన్నికల విధులను కట్టుదిట్టంగా నిర్వహిస్తూ ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో..జిల్లా కలెక్టర్ జడ్పీ సీఈఓ నరేందర్,తహసీల్దార్ లు రాజయ్య, యాకన్న,బషీరోద్దీన్, ధీరజ్,ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికలకు మహబూబ్‌నగర్ పోలీసుల సమగ్ర బందోబస్తు

**- పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ డి.జానకి బ్రీఫింగ్**



జడ్చర్ల డిసెంబర్ 16, (నిజం చెపుతాం)145 గ్రామాలు, 212 పోలింగ్ కేంద్రాల్లో 1249 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రతస్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా బుధవారం జరగనున్న గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ నేపథ్యంలో మంగళవారం జడ్చర్ల మండల కేంద్రంలో బి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఎన్నికల బందోబస్తు విధులకు హాజరైన పోలీసు అధికారులు మరియు సిబ్బందికి జిల్లా ఎస్పీ డి. జానకి సమగ్ర బ్రీఫింగ్ నిర్వహించారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఎన్నికల విధుల్లో పాటించాల్సిన చేయవలసినవి%-%చేయకూడనివి, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, విధి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్పష్టమైన సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. ఓటర్లు ఎలాంటి భయభ్రాంతులు లేకుండా ప్రశాంత వాతావరణంలో తమ ఓటుహక్కునువినియోగించుకునేలా ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది నిష్పక్షపాతంగా,బాధ్యతాయుతంగా చురుకుగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఎక్కడైనా అవాంఛనీయ ఘటనలు తలెత్తిన పక్షంలో తక్షణమే నియంత్రణ చర్యలు చేపట్టి ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని సూచించారు.గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికల బందోబస్తు నిమిత్తం మొత్తం 1249 మంది పోలీసు సిబ్బందిని నియమించినట్లు ఎస్పీ తెలిపారు. ఇందులో 1 ఎస్పీ, 2 అదనపు ఎస్పీలు, 7 డీఎస్పీలు, 29 ఇన్స్పెక్టర్లు, 66 సబ్ ఇన్స్పెక్టర్లు ఉండగా, మిగిలిన 1144 మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారు. ఈ బందోబస్తు అడ్డకల్, బాలానగర్, భూత్పూర్, జడ్చర్ల, మూసాపేట, నవాబుపేట మండలాల్లో అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.మొత్తం 145 గ్రామాల్లో 212 పోలింగ్ కేంద్రాలు, 1254 పోలింగ్ స్టేషన్లు ఉండగా, 44 సమస్యాత్మక గ్రామాల్లో 52 పోలింగ్ కేంద్రంలో 394 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని వివరించారు. భద్రతా చర్యల్లో భాగంగా 44 రూట్ మొబైల్స్, 16 ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్ ( ఎఫ్ ఎస్ టి), 5 స్ట్రైకింగ్ ఫోర్సులు, 5 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సులు మోహరించినట్లు తెలిపారు.గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికలు పూర్తిగా శాంతియుతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సజావుగా జరిగేలా జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా వ్యవహరిస్తోందని జిల్లా ఎస్పీ డి. జానకి స్పష్టం చేశారు.